
Happy Women's Day

ఆంధ్రజ్యోతి

ఇఫ్తార్ : 6.30 | సహర్ : 5.07 (ఆదివారం)

ANDHRAJYOTHY



నల్లగొండ

3

శనివారం 8 మార్చి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.112	175	200
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.5 | కనిష్ఠం 20.4





పల్లె టూ పట్టణం నారీమణులు చేయలేని పనంటూ ఏదీ లేదు. గృహిణిగా, పిల్లలకు తల్లిగా, భర్తకు చేదోడుగా ఉంటూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఇంటి పనులకుతోడు వ్యవసాయ పనులు, కఠినమైన ఉద్యోగ బాధ్యతలు సైతం నిర్వర్తిస్తూ కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలుస్తున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనాలు లోపలి పేజీల్లో..



ఉపాధిలో.. నారీశక్తి

- పనిహాజరులో వారిదే పైచేయి
- ఉమ్మడిజిల్లాలో 8 లక్షల మందికి పైగా మహిళలకు జాబ్‌కార్డు

ఇంటి నాలుగు గోడల మధ్య నుంచి ఆమె బయటపడి కుటుంబ పోషణలో సగభాగమై శ్రమిస్తోంది. పురుషులతో సమానంగా అడుగులేస్తూ దొరికిన ప్రతీ అవకాశాన్ని వదలకుండా దూసుకెళ్తోంది. సంక్షేమపథకాలే కాదు శ్రమైక జీవనంలోనూ ముందుంటోంది. అవకాశం ఏదైనా కావచ్చు.. అందిపుచ్చుకొని ఆర్థికాభివృద్ధిలో ఆమె పాత్ర కచ్చితంగా కనిపిస్తోంది. ప్రతీ పల్లెలోనూ వలసల నివారణకు అమలులోకి తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలులో నారీమణులుకీలక పాత్ర పోషిస్తున్నారు. పని ప్రదేశాల్లో ఎక్కడ చూసినా వారి సం ఖ్యాబలమే ఎక్కువగా కనిపిస్తోంది. జిల్లాకు మంజూరైన ఉపాధి నిధులను ఖర్చు చేయడంతో వచ్చే 15శాత మెటీరియల్ కాం పానెంట్ నిధులు దక్కించుకునేందుకు వారు ఏటా చెమటోడ్చుతున్నారు. ఫలితంగా ప్రతీ మండలానికి ఏటా కనీసం కోటి రూపాయల ఈజీఎస్ నిధులు మంజూరై పల్లె అభివృద్ధికి ఖర్చవుతున్నాయి.

- (ఆంధ్రజ్యోతి,మిర్యాలగూడ అర్బన్)

ఉపాధిహామీ పథకం వినియోగంలో నారీమణులు తమ శక్తి యుక్తులను ప్రదర్శించి పరోక్షంగా గ్రామాభివృద్ధికి బాసటగా నిలుస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పురుషులకంటే మహిళలు ఉపాధిహామీ పథకాన్ని అత్యధికంగా వినియోగించుకుంటున్నారు. ఈ పథకం కింద గ్రామాల్లో జరిగే ప్రతీ పనికి హాజరై అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. ఏటా వేసవి సీజన్‌లో జరిగే పనులకు హాజరయ్యేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్న నేపథ్యంలో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతున్నట్లు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్) గణాంకాలు చెబుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో రూ.422కోట్ల నిధులు

గ్రామీణ ప్రాంతంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధిహామీ పథకం వర్తింపజేసేందుకు అధికారయంత్రాంగం కృషిచేస్తోంది. 2024-25ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో రూ.422 కోట్ల నిధులను ఇప్పటికే కూలీల వేతనాల కోసం ఖర్చుచేశారు.నల్లగొండ జిల్లాలో 3,59,768 జాబ్‌కార్డుల్లో 7,64,390 మంది కూలీలు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో ప్రతీ కుటుంబానికి 100రోజుల పని కల్పించేందుకు 82,22,218 పనిదినాలు మంజూరుకాగా, 63,88,894 పనిదినాలు పూర్తిచేసి రూ.193 కోట్ల నిధుల వినియోగం జరిగింది. సూర్యాపేట జిల్లాలో 2,62,632 కుటుంబాలకు జాబ్‌కార్డులు, 5,70,256మంది కూలీలు ఉండగా, 65,17,562 పనిదినాలకు 51,12,894 పనిదినాలు ఉపయోగించి రూ.154కోట్ల నిధులు సద్వినియోగం చేసుకున్నారు. యాదాద్రి జిల్లాలో 1,43,220 కుటుంబాలకు జాబ్‌కార్డు, 2,85,316మంది కూలీలు ఉండగా, 24,87,832 పనిదినాలను వినియోగించుకోగా రూ.75కోట్ల నిధులు ఖర్చుచేశారు. దీంతో ఉమ్మడి జిల్లాకు మెటీరియల్ కాంపోనెంట్ ఫండ్‌కింద 15శాతం ఈజీఎస్ నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి ప్రాతిపదికన మండలాల వారీగా ఆయా నిధులను వెచ్చించి ఈ నెలాఖరునాటికి ఖర్చు చేసేందుకు అధికారులు కృషిచేస్తున్నారు.

మహిళా కూలీలే అధికం..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7,65,620...

- మిగతా 6వ పేజీలో...



మహిళా సాధికారతకు ఇలా

పట్టుదలగా చదివి.. ఐఏఎస్ కల నెరవేర్చుకుని

- స్వీయ అనుభవంతో సివిల్స్‌కు ప్రిపేరయ్యేవారికోసం పుస్తకం
- మహిళా సాధికారతే అంతర్లీన సూత్రం

బాలికావిద్యకు, మహిళాసాధికారతకు నిరంతర తోడ్పాటు అందించడమే అంతర్లీన సూత్రంగా పనిచేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి అనతికాలంలోనే తనదైన ముద్ర వేశారు. నిత్యం కాళ్లకు బలపంకట్టుకొని జిల్లా అంతటా పర్యటిస్తూ.. ఎక్కడికి వెళ్లినా బాలికల విద్య, పోషకాహారం, మహిళల సాధికారత అంశాలను పర్యవేక్షిస్తున్నారు. అందుకోసం తన శక్తిని, యుక్తిని ఉపయోగించి మహిళాలోకానికి తోడ్పాటునందిస్తూ స్ఫూర్తిని రగిలిస్తున్నారు. నల్లగొండ కలెక్టర్‌గా స్వల్పకాలంలోనే మంచి పేరు తెచ్చుకున్న ఆమె పయనం మహిళలందరికీ స్ఫూర్తిదాయకం.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)



ఇలా త్రిపాఠి

ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌కు చెందిన ఇలా త్రిపాఠికి చిన్నప్పటి నుంచి దేశంలోని అత్యున్నతమైన ఉద్యోగం చేయాలనే ఆకాంక్ష ఉండేది. పేదలకు ఉన్నత స్థాయిలో సేవలందించడమే ఏకైక లక్ష్యంగా, ఆడపిల్లలు బాగా చదువుకునేందుకు వీలైనంతమేర తోడ్పాటునందించాలంటే అది సివిల్ సర్వీసెస్ ద్వారానే సాధ్యమని నమ్మిన ఆమె ఐఏఎస్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆమె బాల్యంలో యూపీలోని అభిషేక్ ప్రకాష్ అనే ఐఏఎస్ అధికారిని అందరూ ఎంతగానో గౌరవించేవారని, ఆయనలా ప్రజల్లో పేరు సంపాదించాలనే కోరికను తన తండ్రితో చెప్పినప్పుడు కష్టపడి చదివి సివిల్స్‌లో ర్యాంక్ సాధిస్తే ఐఏఎస్ అయి ప్రజలకు ఆయనలా సేవలందించవచ్చని సూచించారు. ఆ స్ఫూర్తితోనే సివిల్స్ రాశానని ఆమె పలు సందర్భాల్లో పేర్కొన్నారు. అయితే ఆమెకు ఐఏఎస్ అంత సులభంగా దక్కలేదు. ఢిల్లీలోని అలీగంజ్‌లోని మాంటిస్సోరీ స్కూల్‌లో ప్లస్‌టూ వరకు చదివిన ఆమె, నోయిడాలోని జేపీ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ నుంచి బీటెక్ (ఐటీ) పూర్తిచేశారు. బీటెక్ మూడో ఏడాదిలోనే లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేశారు. 2013లో గ్రాడ్యుయేషన్ పూర్తవగానే, 2015వరకు సుమారు రెండున్నరేళ్లు మైక్రోవేవ్ ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్‌లో ఫైనాన్షియల్ కన్సల్టెన్సీగా కెన్యాలోని నైరోబీలో ఉద్యోగం చేశారు.

తన జీవిత లక్ష్యం సివిల్స్‌కి ప్రిపేరవడం కోసం 2015లో ఆ ఉద్యోగం వదిలేసిన ఆమె సొంతంగానే కష్టపడి నోట్స్ ప్రిపేర్ చేసుకుంటూ సీనియర్లతో చర్చిస్తూ సివిల్స్ పరీక్షలకు సిద్ధమయ్యారు. మొదటి ప్రయత్నంలో 71 మార్కులు సాధించారు. ఆ ప్రయత్నం విఫలమవడంతో రెండో ప్రయత్నంలో కష్టపడి ఆలిండియా 51వ ర్యాంకు సాధించి తన కలను నెరవేర్చుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా అయిన నల్లగొండకు కలెక్టర్‌గా సమర్థంగా పనిచేస్తూ భేష్ అనిపించుకుంటున్నారు.

- మిగతా 6వ పేజీలో...

సూర్యాపేట జిల్లా ఎస్పీగా నరసింహ

భువనగిరి డీసీపీగా అక్షాంశ్‌యాదవ్



ఎస్పీకె. నరసింహ, డీసీపీఅక్షాంశ్ యాదవ్

సూర్యాపేటక్రైం, భువనగిరి టౌన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా ఎస్పీగా కె.నరసింహను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్‌ప్రీత్‌సింగ్‌కు డీఐజీగా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఇప్పటి వరకు పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న కె.నరసింహను నియమించారు. కాగా, ఆయన స్వగ్రామం చందూరు మండలం. గతంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వద్ద ఆయన ఓఎస్డీగా కూడా విధులు నిర్వహించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్ డీసీపీగా 2019 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అక్షాంశ్‌యాదవ్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన డీసీపీ ఎం.రాజేష్ చంద్ర కామారెడ్డి ఎస్పీగా బదిలీ అయ్యారు. రెండున్నర ఏళ్లుగా భువనగిరి డీసీపీగా విధులు నిర్వహించిన రాజేష్‌చంద్ర బదిలీ కావడంతో ఆయన స్థానంలో హైదరాబాద్ సెంట్రల్‌జోన్ డీసీపీగా ఉన్న అక్షాంశ్ యాదవ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో ఒకరు మృతి చెందిన కేసును దర్యాప్తు చేస్తూ పుష్ప-2 హీరో అల్లు అర్జున్‌ను అరెస్టుచేసి అందరి దృష్టిని ఆయన ఆకర్షించారు. అక్షాంశ్‌యాదవ్, బదిలీపై వెళ్తున్న రాజేష్‌చంద్ర ఇరువురు కూడా హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేస్తూనే భువనగిరి జోన్ డీసీపీగా బదిలీపై రావడం గమనార్హం.

జనరిక్ మందులు కూడా మంచివే

డీఎంహెచ్‌వో



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చిట్యాల, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): జనరిక్ మందులు కూడా మంచివేననీ, వాటిపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని డీఎంహెచ్‌వో పుట్ట శ్రీనివాస్ అన్నారు. జన ఔషధి దినోత్సవం సందర్భంగా చిట్యాలలో జనరిక్ మందులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జనరిక్ మందుల్లో ఉండే ఔషధమే ప్రముఖ కంపెనీల మందుల్లో కూడా ఉంటుందన్నారు. జనరిక్ మందులు నాణ్యమైనవే గాక, అతి తక్కువ ధరకు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, డీటీసీవో కళ్యాణచక్రవర్తి, స్థానిక వైద్యాధికారి ఈ.వెంకటేశం, రవి, సత్యనరేష్, సీహెచ్‌వో నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీఎస్‌వోగా హరీష్

- జూనియర్‌కు బాధ్యతలపై పలువురి అసంతృప్తి
- డీఎస్‌వో పోస్టుకు ఓ వైపు పైరవీలు, మరో వైపు వెనకంజ
- ఆసక్తికరంగా జిల్లా పౌరసరఫరాలశాఖ తీరు

నల్లగొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా పౌరసరఫరాలశాఖ ఇన్‌చార్జి డీఎస్‌వోగా పౌరసరఫరాల సంస్థ డీఎం హరీష్‌కు బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డీఎస్‌వోగా పనిచేసిన వెంకటేశ్వర్లు గత నెల 28న ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో ఆయన స్థానంలో వారం రోజులకు పైగా ఎవరినీ నియమించకుండా, ఎవరికీ ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వకుండా నెట్టుకొస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం 'డీఎస్‌వో పోస్టు కోసం జోరుగా పైరవీలు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. ఈ కథనం జిల్లా పౌరసరఫరాలశాఖతో పాటు రాష్ట్ర శాఖలో సైతం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇన్‌చార్జిగా హరీష్‌కు బాధ్యతలు ఇవ్వడంపై సంబంధిత శాఖలో సీనియర్లు అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. గతంలో పలు జిల్లాల్లో ఇన్‌చార్జి డీఎస్‌వోగా పనిచేసిన ఓ అధికారి ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో పౌరసరఫరాల శాఖలో ఉన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు సంబంధిత అధికారికి బాధ్యతలు అప్పగించకుండా, జూనియర్ అధికారికి ఏ విధంగా బాధ్యతలు అప్పగించారనే చర్చ విస్తృతంగా చర్చ సాగుతోంది.

ఏ శాఖలోనైనా ఉన్నతాధికారి ఉద్యోగ విరమణ పొందినా, లేదా బదిలీ అయినా ఆయన తరువాత అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగిస్తారు. లేదంటే ఇతర జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన వారికి పోస్టింగ్ ఇస్తారు. దీనికి తోడు గెజిటెడ్ అధికారికి ఇన్‌చార్జి డీఎస్‌వో పోస్టు ఇవ్వాల్సి ఉండగా, గెజిటెడ్ హోదా లేని వ్యక్తి పోస్టు ఇచ్చినట్లు చర్చ సాగుతోంది. ఇక డీఎస్‌వో పోస్టుకోసం ముగ్గురు అధికారులు తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్నా, నల్లగొండ జిల్లా పరిస్థితులు అంత అనుకూలంగా ఉండవని, ఇక్కడ ధాన్యం కొనుగోలుతో పాటు మిల్లర్లతో సమస్యలు వంటివి తలనొప్పులు ఉంటాయని వారు వెనకంజ వేస్తున్నట్లు సమాచారం. మొత్తానికి పౌరసరఫరాలశాఖలో పరిణామాలు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతున్నాయి.

ఎల్లమ్మకు కుంకుమ పూజ



ఎల్లమ్మకు హారతి ఇస్తున్న అర్చకస్వామి

కనగల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం పాల్గుణ మాసం శుద్ధ అష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నిజాభిషేకాలు, దుర్గాదేవి సహస్రనామాలతో విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. చీరసారె, ఒడి బియ్యం సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. వైదిక కార్యక్రమాలు ఆలయ ముఖ్య అర్చకుడు నాగోజు మల్లాచారి ఆధ్వర్యంలో కొనసాగాయి.

స్థానిక సమస్యలపై ప్రజా పోరాటం

నకిరేకల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించేందుకు నాయకులు గ్రామాల్లో పర్యటించాలన్నారు. సమావేశంలో వంటెపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు మర్రి వెంకటయ్య, ఎరుకల అంజయ్య, వంటెపాక కృష్ణ, స్వరూప, అర్యుకనపల్లి సైదులు, నర్సింహ్మ, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సంకల్పంతోనే కృష్ణా జలాలు

డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంకల్పంతోనే మునుగోడు మండలానికి కృష్ణా జలాలు వచ్చాయని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రత్తిపల్లి, గంగోరిగూడెం, పులిపల్పుల గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని చెరువులోకి బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు నుంచి నీరు రావడానికి మునుగోడు ఎమ్మెల్యే తన సొంత నిధులతో కాల్వ తవ్వించారన్నారు. రత్తిపల్లి, గంగోరిగూడెం, పులిపల్పుల గ్రామాలకు కృష్ణా జలాలు అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమనపల్లి సైదులు, ఉపాధ్యక్షుడు దోటి నారాయణ, రత్తిపెల్లి మాజీ సర్పంచులు కోట్ల నర్సిరెడ్డి, మాదగోని రాజేష్ గౌడ్, రైతు సంఘం నాయకులు బొల్గురి నరసింహ, గుత్తా రాజిరెడ్డి, గోపగోని పాపయ్య, బొమ్మగాని భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్టుపై విద్యుత్ కేబుళ్లకు టెండర్

రూ.82.24లక్షల వ్యయం

నాగార్జునసాగర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల వరప్రదాయిని, బహుళార్థ సాధక ప్రాజెక్టు అయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఎడమ వైపున నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శ్రీధర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రాజెక్టుపై కంట్రోల్‌రూం, లిఫ్ట్‌రూం, గ్యాలరీలల్లో, క్రస్ట్ గేట్లపై ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కేబుల్ ప్యానళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో వాటిని తొలగించి నూతన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కేబుల్ ప్యానళ్ల ఏర్పాటు చేసేందుకు టెండర్ దాఖలు చేయాలని ఎస్ఈ కోరారు.



రూ.82,24,085 వ్యయంతో పనులు చేపట్టడానికి టెండర్‌లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు టెండర్ దాఖలు చేయవచ్చన్నారు.



అరుట్ల కమలాదేవి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు. ఉమ్మడి జిల్లా మొదటి మహిళా ఎమ్మెల్యే.



సుధామూర్తి, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకురాలు. టాటా కంపెనీలో మొదటి మహిళా ఇంజనీర్.



సరోజినినాయుడు, భారతదేశ మొదటి మహిళా గవర్నర్. భారత కోకిల అని కూడా పిలుస్తారు.



కొండవీటి జ్యోతిర్మయి, ఆధ్యాత్మిక మహిళాగురువు. సేవా కార్యక్రమాల్లో ముందుంటారు.



మదర్ థెరిస్సా, మిషనరీ ఆఫ్ చారిటీ వ్యవస్థాపకురాలు. సామాజిక సేవా కార్యకర్తగా గుర్తింపు.



సావిత్రిబాయిపూలె, దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. బాలికల పాఠశాల ఏర్పాటులో కీలక వ్యక్తి.

ఆమె మాట

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



మహిళలు అన్నిరంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. ప్రతీ మహిళ చదువులో రాణిస్తే కుటుంబం కూడా ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. ప్రతీ మహిళా తమ పిల్లలపై శ్రద్ధ చూపించాలి. పిల్లలు ఇంటికి రాగానే ట్యూషన్ చెప్పడంతో పాటు హోంవర్క్ చేయిస్తూ తల్లి కూడా పిల్లలతో పాటు ఏదో ఒక పుస్తకం చదువుతుంటే పిల్లలకు ఆసక్తి పెరుగుతుంది. ప్రతీ మహిళ నైపుణ్యాభివృద్ధిలో రాణించాలి. అదేవిధంగా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉన్నట్లయితే కుటుంబం అంతా అన్నిరంగాల్లో రాణించగలుగుతుంది. బయటిఆహారం కంటే ఎక్కువగా ఇంటి ఆహారాన్నే తినాలి. టీవీని, ఫోన్లను ఎక్కువగా చూడటం, మాట్లాడటం చేయకూడదు. విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యం.

శ్రీవాణి, డీటీసీ నల్లగొండ

మహిళలు సాధికారత సాధించాలి



ప్రస్తుత సమాజంలో మహిళలు సాధికారత సాధించినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారు. మహిళలకు అవకాశం కల్పిస్తే పురుషులతో దీటుగా ఏ రంగంలోనైనా రాణిస్తారు. మహిళలు సాధికారత సాధించడం ద్వారా జీవితానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. మహిళలు విద్యపై దృష్టి సారిస్తే కుటుంబమంతా అభివృద్ధి చెందుతుంది. అక్షరాస్యతతో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్త్రీలు బలహీనులు అనే భావనపోయి ఉన్నతస్థాయికి ఎదగడానికి ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఐ లావణ్య, ఎంవీఐ, డీటీవో

ఆర్టీసీ ప్రగతి చక్రానికి అతివల.. రైట్ రైట్



● మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దెబస్సులు

(ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక బృందాలకు ఆర్టీసీలో అద్దె బస్సులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లాలైన మహబూబ్‌నగర్, కరీంనగర్‌లను ఎంపికచేశారు. ఈ నెల 8న హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఒప్పందాలు కుదిరింది. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దెబస్సులను కేటాయిస్తూ ఈ నెల 4న ఉత్తర్వులు చేశారు. తొలివిడతలో మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150బస్సులను కేటాయించారు. అద్దె బస్సులకు ప్రభుత్వం ఒక్కోబస్సుకు రూ.77,220 అద్దె చెల్లించనుంది. దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం విశేషం. ఇక పోతే నల్లగొండ రీజియన్‌లో ఏడు డిపోల పరిధిలో మహిళా సంఘాలకు త్వరలో అద్దె బస్సులను ఇవ్వనున్నారు. ఇప్పటికే అధికారులు ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చు వంటి అంశాలపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అం దించారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన అనంతరం తుదినిర్ణయం జరగనుంది. బస్సుల సంఖ్యను పెం చడంతో పాటు మహిళా సంఘాలకు ఉపాధి కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన బస్సులను అద్దెకు తీసుకోవాలని నిర్ణయించడంతో మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని అమలుచేస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలుచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకోవడంతో మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వమే ఇవ్వనుంది. త్వరలోనే రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రెండో విడతలో 450 ఆర్టీసీ అద్దెబస్సులను కేటాయించనున్నారు. ఇందులో కొన్నిబస్సులు నల్లగొండ రీజియన్‌కు రానున్నాయి. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దెబస్సులు కేటాయించడం మహిళా గ్రూపులకు మంచి శుభపరిణామంగా చెబుతున్నారు.

ఇంటికీ, సంస్థకూ కండక్టరే

మహిళలు ఇంటిని ఎంత బాధ్యతగా చూసుకుంటారో, కండక్టర్‌గా కూడా అంతే బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నారు. ఇటు ఇల్లు, అటు ఉద్యోగ బాధ్యతల్లో ద్విపాత్రాభినయం చేస్తూ పురుషులతో పోటీపడుతున్నారు. బస్సే తమ ఇల్లుగా, ప్రయాణికులను కుటుంబ సభ్యులుగా భావిస్తూ ఎన్నో సవాళ్లతో పాటు ఇబ్బందులను అధిగమిస్తున్నారు. ఇంటికి ఆర్థిక భరోసాతో పాటు సంస్థను ప్రగతి పథంలో నడిపించడంలో ముందుంటున్న మహిళా కండక్టర్ల దైనందిన జీవితంపై ఆంధ్రజ్యోతి 'జీవన చిత్రం'

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్‌ఆర్టీసీలో మహిళా కండక్టర్ల వ్యవస్థ 1997లో వచ్చింది. ఉద్యోగాల్లో మహిళలకు సమాన హక్కు కల్పించే సంకల్పంలో ఆర్టీసీలో మహిళా కండక్టర్లను నియమించారు. కిటకిటలాడే ప్రయాణికులతో వెళ్లే బస్సుల్లో ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ, పురుషులకు తీసిపోమంటూ కార్యదక్షత ప్రదర్శించి నారీశక్తికి నిదర్శనంగా నిలిచారు. నల్లగొండ రీజియన్ పరిధిలో 310మంది మహిళలు కండక్టర్లుగా పనిచేస్తున్నారు.

సూర్యుడి కంటే ముందే లేచి

మహిళా కండక్టర్ల దైనందిన జీవితం ఎన్నో సవాళ్లతో కూడుకుంది. ఇతర ఉద్యోగులకు మహిళా కండక్టర్ల విధినిర్వహణకు తేడా ఉంది. కార్యాలయ ఉద్యోగాల్లో కొద్దిగా ఆలస్యమైనా నష్టమేమీ ఉండదు. కానీ కండక్టర్ ఉద్యోగంలో మాత్రం సమయపాలన తప్పనిసరి. దీంతో సూర్యుడి కంటే ముందే లేచి ఇంటి పనులు, వంటింటి పనులు చక్కబెట్టుకోవాలి. ఇటు పాఠశాలలకు వెళ్లే పిల్లలకు, అటు ఉద్యోగాలకు వెళ్లే భర్తకు లంచ్‌తో పాటు ఇంట్లో వారికి అన్ని సిద్ధం చేసి విధులకు వెళ్లాల్సి ఉంటుంది. ఇంట్లో ఎవరైనా పెద్ద వయసు వారుంటే వారి ఆరోగ్యానికి తగినట్టుగా వంట చేసి పెట్టాలి. ఇవన్నీ చేసి తిరిగి ఉదయాన్నే హడావుడిగా ఒక్కోసారి తినడానికి సమయం ఉండక ఖాళీ కడుపుతోనే డ్యూటీలకు హాజరయ్యే పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

ఒత్తిడిలో మహిళా కండక్టర్లు

మహిళా కండక్టర్లు తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారు. ప్రస్తుత కాలంలో భార్యభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తే తప్ప కుటుంబం సాఫీగా నడవని పరిస్థితి. ఆ పరిస్థితుల ప్రభావం ఎక్కువగా మహిళలపై పడుతోంది. ప్రస్తుతం మహాలక్ష్మీ పథకంతో బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య బాగా పెరుగుతోంది. దీంతో టికెట్లు ఇవ్వడం మొదలు, నగదు నిర్వహణ వంటి విషయాల్లో మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్నారు. ఏచిన్న పొరపాటు జరిగినా శాఖపర చర్యలు ఉంటున్నాయి.అయితే గతంలో పొరపాట్లు జరిగితే చర్యల విషయంలో కొంత మానవతా దృక్పథం ఉండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



తప్పని ఆరోగ్య సమస్యలు

ప్రధానంగా మహిళా కండక్టర్లు ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటున్నారు. గంటల తరబడి నిలబడే పరిస్థితుల్లో నెలసరితో పాటు విధుల్లో ఉన్నపుడు మూత్ర విసర్జన విషయంలో మహిళా కండక్టర్‌లు ఎవరికీ చెప్పుకోలేని బాధపడాల్సి వస్తోంది. ఏదేని బస్టాండ్ వచ్చే వరకూ ఇబ్బంది తప్పడంలేదు. దీంతో ఆరోగ్యపరంగా దుష్ఫలితాలను ఎదురవుతున్నాయి. ఇదే పరిస్థితితో కొందరు మహిళాకండక్టర్లు గర్భకోశ సంబంధిత వ్యాధుల బారిన పడినట్లు తెలుస్తోంది.



ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయాలి



ఆర్టీసీలో మహిళా కండక్టర్లకు ఎనిమిది గంటల పనిదినాన్ని అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలి. కండక్టరుగానే కాకుండా ఇల్లాలిగా కుటుంబబాధ్యతలూ చూసుకోవాల్సి ఉన్నందున వీలైనంత మేర సాయంత్రం ఏడు గంటల్లోపే ఇంటికి చేరేలా డ్యూటీ చార్ట్ వేయాలి. ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులకే కేటాయించాలి. రుతుక్రమం సమయంలో మూడు రోజుల పాటు సెలువులు ఇవ్వాలి.

జీ.శ్రీదేవి, కండక్టరు

చట్టాలివిగో సఖీ

మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాల కల్పనలో చిన్నచూపు కనిపిస్తోంది. సమాజంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తున్న మహిళకు అవమానాలు తప్పడంలేదు.రాజకీయంగా, ఉద్యోగపరంగా అకాశాలు సన్నగిల్లుతున్నాయి. స్త్రీలపై నేటికీ అత్యాచారాలు, వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇంకా అమల్లోకి రాలేదు. పోక్సో, నిర్భయ వంటి చట్టాలను మరింత కఠినతరం చేయాల్సి ఉంది. సమానత్వం కోసం స్త్రీ ఇంకా పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మహిళ చట్టాలపై అవగాహన కోసం ప్రత్యేక కథనం..

(ఆంధ్రజ్యోతి-హుజూర్‌నగర్)

వివక్ష, హింస, దోపిడీ నుంచి మహిళలను రక్షించేందుకు రాజ్యాంగంలో ప్రత్యేకంగా చట్టాలను పొందుపరిచారు.

- **గృహ హింస చట్టం :** మహిళలకు రక్షణ కోసం 2005లో ఈ చట్టం చేశారు. శారీరక, లైంగిక, మానసిక వేధింపుల నుంచి ఈ చట్టం రక్షిస్తుంది. ఇది రక్షణ ఉత్తర్వులు, నివాస ఉత్తర్వులు, అదేవిధంగా ద్రవ్య ఉపశమనం అందిస్తుంది.
- **వరకట్న నిషేధ చట్టం (1961) :** ఈ చట్టం వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం నేరంగా పరిగణిస్తుంది.
- **అనైతిక వ్యాపార(నివారణ) చట్టం (1956) :** అనైతిక వ్యాపార నివారణ చట్టం మానవ అక్రమ రవాణాకు సంబంధించినది.
- **సతి కమిషన్(నివారణ) చట్టం (1956) :** సతీ కమిషన్ నివారణ చట్టం సతీ ఆచారాన్ని నిరోధిస్తుంది.
- **మహిళ అసభ్య ప్రాతినిధ్యం (నిషేధం) చట్టం :** 1986లో ఈ చట్టం ఏర్పాటుచేశారు. మహిళలపై అసభ్యకరమైన వాటిని ఈ చట్టం నిషేధిస్తుంది.
- **బాల్య వివాహాల నిషేధ చట్టం :** దేశంలో బాల్య వివాహాలను నిర్మూలించేందుకు 2006లో చట్టాన్ని ఏర్పాటుచేశారు.
- **మాతృత్వ హక్కులు :** గర్భవతికి రక్షణ ఇవ్వడానికి చట్టాలు ఉన్నాయి. మాతృత్వ సెలవులు, ఆర్థిక సహాయం, ఇతర రక్షకులు మహిళల యొక్క హక్కులలో భాగంగా మారాయి.

మహిళల ఇతర హక్కులలో...

ప్రసూతి సెలవు హక్కు, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమాన అవకాశాల హక్కు. అదేవిధంగా వివక్ష నుంచి విముక్తి పొందే హక్కు. స్త్రీ చదువుకునే హక్కు, ఆస్తిని కలిగి ఉండే హక్కు. ఓటు హక్కు, సమానవేతనం పొందే హక్కు ఉన్నాయి.

● చట్టాలపై అవగాహన ఉండాలి



మహిళా చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం. జిల్లాస్థాయిలో మహిళ సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి. మనదేశంలో మహిళలకు ఉన్న హక్కులు ఇతర దేశాల్లో కనిపించవు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మపరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడటమే ఆక నేటి ఆధునిక సమాజంలో స్త్రీ పాత్రను గౌరవించి, ఆదరించాలి. అనేక పాత్రలు పోషిస్తున్న మహిళకు సాధికారిత ఎంతో అవసరం.

- శ్రీనివాసుల రేణుకాదేవి, ఏజీపీ, సీనియర్ సివిల్ జడ్జికోర్టు


హింస భరించలేకపోతున్నాం

● 'ఆంధ్రజ్యోతి' సర్వేలో మహిళల మనోగతం




పని ప్రదేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమపై హింస పెరిగిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళల స్థితిగతులపై 'ఆంధ్రజ్యోతి' సర్వే నిర్వహించింది. నాలుగు అంశాలపై నిర్వహించిన సర్వేలో ప్రతీ అంశంలో 100 మంది నుంచి అభిప్రాయాలను సేకరించింది. యువతుల నుంచి మొదలు వివాహిత, ఉద్యోగి, కూలీలతో పాటు అన్నివర్గాల మహిళలకు ప్రాతినిధ్యం కల్పించింది. మహిళా దినోత్సవం గురించి తెలుసా అన్న ప్రశ్నకు 66 మంది తెలుసనే సమాధానమిచ్చారు. తెలియదని 26 మంది పేర్కొన్నారు. అదేవిధంగా మహిళల రక్షణకు చట్టాలు అమలవుతున్నాయా అన్న ప్రశ్నకు అమలుకావడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మహిళలపై హింస పెరిగిందా అన్న ప్రశ్నకు 68 మంది అవుననే సమాధానం వచ్చింది. చెప్పలేం అని 14 మంది మాత్రమే తెలిపారు. పనిప్రదేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అన్న ప్రశ్నకు 51 మంది అవునని, ఎవరికీ చెప్పకోలేం అంటూ 32 మంది ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా 100 మందిని సర్వే చేయగా మహిళలపై హింస పెరిగిందన్న అంశంలో ఎక్కువ మంది ఏకాభిప్రాయంతో సమాధానమిచ్చారు.


● మహిళా దినోత్సవం గురించి తెలుసా?




● మహిళా రక్షణ చట్టాలు పక్కాగా అమలవుతున్నాయా?



● మహిళలపై హింస పెరిగిందా?



● పని ప్రదేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా?



అభినయని



ఆలోకనం



శాంతం



ఎదురుచూపు



రౌద్రం

యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో నృత్యకళాకారిణి హావాభావాలు

మహిళా జీవితాల్లో సోలార్ వెలుగులు

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం బస్సులను కొనుగోలు చేసి ఇచ్చి, వాటిని ఆర్టీసీకి అద్దెకి ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుండగా, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకం కింద మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ముమ్మరంగా కృషి చేస్తోంది. ఈ పవర్ ప్లాంట్ల ద్వారా ఇటు వినియోదారులకు విద్యుత్ అందుబాటులో ఉండటంతో పాటు అటు మహిళా సంఘాలకు నెలనెలా ఆదాయం రానుంది. యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలోని దేవాదాయ శాఖకు చెందిన 12 ఎకరాల భూమిలో మూడు సంఘ బంధాల ఆధ్వర్యంలో మూడు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం.

(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

విద్యుత్ సబ్‌స్టేషన్లకు సమీపంలోని ప్రభుత్వ, దేవాదాయ శాఖ భూములను అద్దెకు తీసుకుని సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో మెగావాట్ విద్యుదుత్పత్తి సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుంది. ఒక్కో మెగావాట్ విద్యుదుత్పత్తికి ప్లాంట్ ఏర్పాటుకు రూ.3 కోట్లు ఖర్చవుతుంది. అందులో కేంద్ర ప్రభుత్వం 90శాతం (రూ.2.70 కోట్లు) సబ్సిడీ ఇస్తోంది. సంఘ బంధాలు రూ.30లక్షలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. సంఘం బంధం వద్ద డబ్బులు లేని పక్షంలో బ్యాంకు నుంచి రుణం ఇప్పిస్తారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తొలి సోలార్ పవర్ ప్లాంటు

మహిళా సంఘాల ఆధ్వర్యంలో తొలి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని బుజిలాపురం దేవాదాయ శాఖ భూమి అనువైన స్థలంగా అధికారులు గుర్తించారు. మోత్కూరు- నార్కట్‌పల్లి రోడ్డుకు ఉండటంతో పాటు మోత్కూరు 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కనే ఉంది. గతంలో ఈ భూమిని రైతులు లీజుకు తీసుకునేవారు. అదే లీజుతో సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు మహిళా సంఘాలు లీజుకు తీసుకున్నట్టు తెలిసింది. నాలుగు ఎకరాల్లో ఒక మెగావాట్ విద్యుదుత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లాంట్ చొప్పున మూడు ప్లాంట్స్ ఏర్పాటు చేయనున్నారు. ఒక ప్లాంట్ మోత్కూరు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు కానుండగా, మరో రెండు అనాజిపురం, ముశిపట్ల సంఘబంధాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. డీఆర్‌డీఏ, దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు భూమిని పరిశీలించి నివేదికలు ప్రభుత్వానికి పంపినట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాష్ట్రంలో ఇదే తొలి మహిళా సోలార్ పవర్ ప్లాంటు కానుంది.

● ఇదిలా ఉండగా గ్రామ ప్రజలకు కనీస సమాచారం ఇవ్వకుండా, గ్రామసభ నిర్వహించి ప్రజల ఆమోదం తీసుకోకుండా భూమి లీజుకు ఇవ్వడంపై గ్రామస్థులు అభ్యం తరం తెలుపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు కొందరు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలుస్తోంది.



నల్లగొండ జిల్లాలో

(ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

నల్లగొండ జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కానున్నాయి. ఒక్కో ప్లాంట్‌లో రెండు మెగావాట్ల విద్యుదుత్పత్తి కానుంది. రాష్ట్రంలోని ఒక్కో జిల్లాకు రెండు మెగావాట్ల చొప్పున కేటాయించగా అందులో నల్లగొండ జిల్లాకు రెండు ప్లాంట్‌లను కేటాయించారు. ఇందులో అడవిదేవులపల్లి మండలం ముల్కచర్ల, చండూరు మండలం కస్తాల గ్రామాల్లో ప్లాంట్లను నిర్మించనున్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ.3కోట్లను కేటాయించింది. 25 ఏళ్ల పాటు మహిళా సంఘాలకు నిర్వహణ బాధ్యత అప్పగించనున్నారు. ప్రతి నెలా ఒక్కొక్క ప్లాంట్‌కు రూ.20లక్షల ఆదాయం సమకూరనుండగా మహిళా గ్రూపులకు రూ.1.60 లక్షలు అందజేస్తారు. మిగతా డబ్బులు మొత్తం ప్లాంట్ నిర్వహణ కోసం కేటాయించనున్నారు. ఒక్కో గ్రూపులో 600మంది ఉండగా రెండు గ్రూపులు కలిపి మొత్తం 1200మందికి ఆ రెండు మండలాల్లో ప్రయోజనం చేకూరనుంది.

బుజిలాపురంలో ప్లాంట్ ఏర్పాటుకు కృషి

మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలోని దేవాదాయ శాఖ భూమిని లీజుకు తీసుకుని మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటు చేస్తే మహిళా సంఘాలకు ప్రతి నెలా ఆదాయం రానుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దేవాదాయ శాఖ భూమిలో ప్లాంట్ ఏర్పాటును కొందరు గ్రామస్థులు వ్యతిరేకించడం నా దృష్టికి రాలేదు.

నాగిరెడ్డి, డీఆర్‌డీవో, యాదాద్రిభువనగిరి జిల్లా



మల్లు స్వరాజ్యం. తెలంగాణ సాయుధపోరాట యోధురాలు. కమ్యూనిస్టు నాయకురాలు.



కల్పనాచావ్లా. భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి.ఏరో స్పేస్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలు.



రాణిరుద్రమాదేవి. కాకతీయుల వంశానికి చెందిన రాణి. తెలంగాణను ఏలిన మొదటి మహిళ.

మహిళలు మహా రాణులు



చాకలి ఐలమ్మ. తన భూమిపై హక్కుల కోసం విస్నూర్ జమీందర్‌పై తిరగబడిన మహిళ.



లక్ష్మీ సెహగల్. స్వాతంత్ర్య యోధుడు చంద్రబోస్‌కు చెందిన జాతీయ సైన్యంలో కెప్టెన్.



కిరణ్‌బేడీ. దేశ మొదటి మహిళా ఐపీఎస్. బాల్యంలో టెన్నిస్ క్రీడాకారిణి కూడా.



ఆటో నడుపుతున్న నాగలక్ష్మి

ఆటో నడుపుతూ... ఆదర్శం..

(ఆంధ్రజ్యోతి-కోదాడటౌన్)మార్చి7: సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కొమరబండకు చెందిన నాగలక్ష్మి బీఏ, బీఈడీ పూర్తి చేసింది. డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగం రాకపోయినా ఆత్మ విశ్వాసం కోల్పోకుండా ఆటోడ్రైవింగ్ నేర్చుకొని వృత్తిలో కొనసాగుతూ కుటుంబానికి అండగా ఉంటోంది. వివిధ ప్రాంతాల నుంచి కోదాడ పట్టణానికి వచ్చే మహిళలకు మూత్రశాల లేక ఇబ్బంది కలగకుండా ఉండడానికి ఆరేళ్ల క్రితం కోదాడ పట్టణానికి చెందిన కల్యాణంపూడి సుష్మ సహకారంతో షీటీమ్ మొబైల్ టాయిలెట్ ఆటోను ఏర్పాటు చేశారు. ఈ ఆటో నడిపేందుకు డ్రైవర్‌గా నాగలక్ష్మి మున్సిపాలిటీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా ఎంపిక చేశారు. అయితే కొద్ది రోజులుకు ఆటో షీ టాయిలెట్స్ ఆటో సాంకేతిక కారణాలతో నిలిచిపోయింది. దీంతో అప్పటి నుంచి మునిసిపల్ చెత్త ఆటో నడుపుతోంది. ఉదయం 5 నుంచి 1గంట వరకు విధులు నిర్వహిస్తున్నది. ఆటో నడుపుతున్న నాగలక్ష్మికి మహిళా మణులు జేజేలు పలుకుతున్నారు.



మునిసిపల్ ఉద్యోగినిగా నాగలక్ష్మి

నాన్న ప్రోత్సాహంతో చదివి...



నా పదవ తరగతి పరీక్షలు పూర్తి కాగానే పెళ్లి చేస్తానని అమ్మ పట్టుబట్టింది. నేను పై చదువులు చదవాలన్నదే నా లక్ష్యమని పెళ్లికి అంగీకరించలేదు. మా నాన్న ప్రోత్సాహంతో ఓయూ పీజీ చేశాను. 2005లో వివాహం చేసుకొని ప్రైవేట్ లెక్చరర్‌గా పనిచేశాను. పిల్లలకు మూడున్నరేళ్లు ఉన్న సమయంలో నాన్న చంద్రశేఖర్‌రెడ్డి, భర్త అమరేందర్‌రెడ్డి సహకారంతో గ్రూపు -2 ప్రిపేర్ అయి డైరెక్టుగా గెజిటెడ్ ఈవోఆర్డీ ఉద్యోగం పొందాను. అనంతరం ఎంపీడీవోగా పదోన్నతి సాధించాను. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలకు స్వేచ్ఛ ఇవ్వాలి. ఆ స్వేచ్ఛను ఆడపిల్లలు కాపాడుకోవాలి.

జ్యోతి లక్ష్మి ఎంపీడీవో, శాలిగౌరారం

భర్త కష్టానికి తోడైన ఎల్లమ్మ

యాదగిరిగుట్ట రూరల్, (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 12వార్డుల్లో కుటుంబానికి అండగా ఉండడానికి ఆటో నడుపుతూ తోడుగా ఉంటుందని ఎల్లమ్మ. తన భర్త కు తోడుగా తన వంతు సహకారం పూర్తిగా ఉంటే బాగుంటుందని సంకల్పంతో నాలుగేళ్లుగా ఇంటింటికి ఆటో నడుపుతూ చెత్త సేకరిస్తోంది. తన భర్త కష్టానికి తోడు ఉండటం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఎల్లమ్మ తెలిపారు.

మహిళలకు రక్షణ ఏదీ?

మహిళా దినోత్సవం రోజు ప్రజా ప్రతినిధులు, అధికారులు ర్యాలీలు నిర్వహించి ఉపన్యాసాలు చేస్తారే తప్ప మహిళలకు రక్షణ ఏది? మహిళ దినోత్సవం రోజే

ప్రభుత్వానికి మహిళలు గుర్తుకు వస్తారు. మహిళ సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టడంలేదు. మహిళ సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి రక్షణ చర్యలు చేపట్టాలి. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వాలు అడుగులు వేయాలి.

-లింగంపల్లి అనిత, దేవరకొండ





అవార్డు అందుకుంటున్న ఆదర్శ రైతు నారెడ్డి తారాదేవి (ఫైల్ ఫొటో)

మొక్కవోని ధైర్యంతో.. సేద్యం

- ఆదర్శ రైతు నారెడ్డి తారాదేవి
- వరించిన నాలుగు అవార్డులు

రాజాపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): భర్తను కోల్పోయినా మనోధైర్యం వీడకుండా పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఆదర్శంగా నిలిచింది రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన నారెడ్డి తారాదేవి. లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన తారాదేవి 1992లో నారెడ్డి రాజిరెడ్డి వివాహం చేసుకుంది. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిల్లలు రెండు, మూడేళ్ల వయస్సు ఉండగానే భర్త రాజిరెడ్డి 1998లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అయినప్పటికీ ఆమె వ్యవసాయాన్నే నమ్ముకుని ప్రతి ఏడాది 10 నుంచి 12 ఎకరాల్లో సీజనల్ పంటలను సాగు చేస్తోంది. సేంద్రీయ ఎరువులను వినియోగిస్తూ తక్కువ వ్యయంతో అధికదిగుబడులు సాధిస్తోంది. దుక్కి దున్నకం మొదలు, విత్తనం వేయడం, నాటు వేయడం, కలుపు తీయడం, మందులు చల్లడం అన్నీ తానే చేస్తోంది. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తోంది. ఈ ఏడాది ఎనిఇది ఎకరాలు సాగు చేయగా, నాలుగు ఎకరాల్లో సన్న రకం, నాలుగు ఎకరా ల్లో దొడ్డు రకం సాగు చేశారు. కూలీల ఖర్చు తగ్గించేందుకు వేద జల్లే పద్ధతిలో వరి నా ట్లు వేశారు. గత ఏడా ది ఎకరానికి 28 క్విం టాళ్ల దిగుబడి సాధించారు. మరో వైపు రైతులకు సలహాలు, సూచనలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తూ వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపిస్తున్నారు. వ్యవసాయం చేస్తూనే ఇద్దరు పిల్లలు ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. ఆమె మెలకువలతో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధించి అవార్డులు అందుకున్నారు. 2012లో మహిళా ఆదర్శ రైతుగా, 2014లో సృజనాత్మకతపై కంపసాగర్‌లో, నల్లగొండలో, 2023లో వరిలో అధిగ దిగుబడి సాధించిన మహిళా ఆదర్శ రైతు అవార్డును రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వ విద్యాయం నుంచి అందుకున్నారు. మహిళలు తారాదేవిని ఆదర్శంగా తీసుకుని ధైర్యంతో ముందుకు వెళ్లాలని పలువురు కోరుతున్నారు.



అవార్డు అందుకుంటున్న ఆదర్శ రైతు నారెడ్డి తారాదేవి (ఫైల్)

నేత్రపర్వంగా ఎదుర్కోలు మహోత్సవం

● రాత్రి అశ్వవాహనంపై ఊరేగిన నరనారసింహుడు

యాదగిరిగుట్ట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు శుక్ర వారం రాత్రి విశేష ఘట్టమైన ఎదుర్కోళ్లోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. సాయంత్రం వేద పారాయణాలు, హవనం చేపట్టి స్వామి అమ్మవార్లను బంగారు ఆభరణాలు, వజ్రవైఢూర్యాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్య మనోహరంగా అలంకరించారు. వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ అశ్వవాహనంపై నృసింహుడు, ముత్యాల పల్లకిలో లక్ష్మీఅమ్మవారిని ఆలయ కల్యాణమండపానికి ఊరేగింపుగా చేర్చి ఎదుర్కోలు మహోత్సవం సంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఉత్సవమూర్తులను కల్యాణ వేదికపై ఎదురెదురుగా అధిష్టింపజేసి స్వామివారి తరపున కొంతమంది అమ్మవారి తరపున మరికొంతమంది అర్చకులు, అధికారులు రెండు వర్గాలుగా విడిపోయారు. అప్పుడు ఇరు వర్గాల నడుమ జరిగిన వాదోపవాదాలు, వాద సంవాదాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. మా అమ్మవారు సుగుణాల రాశీ..మీ స్వామి అతి భయంకరుడు..., సింహరూపుడు...మృగ ఆకారం కలిగిన వాడు.. మా అమ్మవారు చూస్తేనే భయపడుతోందని అమ్మవారి తరఫున అర్చకులు చలోక్తులు విసిరారు. అందుకు అనుగుణంగా స్వామివారి తరపున వారు దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతారమెత్తినదే అతి భయంకర స్వరూపం. నిజానికి మా స్వామి ఎంతో సుందరవదనుడు... ఎంతో మహిమాన్వితుడు...మా స్వామిని మీ అమ్మవారు కల్యాణమాడటం ఎంతో అదృష్టమని స్వామివారి తరపున అర్చకులు వివరిస్తారు. అంతలోనే అమ్మవారి తరఫున అర్చకులు తామేమీ తీసిపోము అన్నట్లుగా మా అమ్మవారు లక్ష్మీదేవి మీ స్వామివారికి..మా అమ్మవారు తోడు కావడం వల్ల ధన, కనక, వజ్రవైఢూర్యాలతో విరాజిల్లుతోందని అమ్మవారి తరపు అర్చకులు స్వామివారి తరపున అర్చకులకు వివరిస్తారు. జగద్రక్షకులైన లక్ష్మీనరసింహుల తిరుకల్యాణోత్సవాన్ని రాత్రి తులా లగ్న సుముహూర్తంలో నిర్వహించేందుకు వేద పండితులు ముహూర్తం నిర్ణయించారు. ఆనందోత్సాహాల మధ్య గోవింద నామంతో భక్తులు గొంతు కలపగా యాదగిరికొండ ప్రతిధ్వనించింది. ఉత్సవాలు ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించగా కలెక్టర్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉత్సవాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నర్సింహమూర్తి, ఈవో ఏ. భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రమేష్‌బాబు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. కాగా రాత్రి స్వామిని అశ్వవాహనంపై ఊరేగించారు.



జగన్మోహిని అలంకారంలో దేవదేవుడు



ఎదుర్కోళ్ల మహోత్సవం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది, భక్తులు

మహోత్సవాల్లో నేడు

స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఉదయం స్వామివారికి తిరుమంజనాలు, హనుమంత వాహన సేవలో శ్రీ రామ అలంకరణ, రాత్రి గజవాహన సేవలో స్వామిఅమ్మవార్ల తిరుకల్యాణోత్సవ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. కాగా, శనివారం రాత్రి జరగనున్న తిరు కల్యాణోత్సవానికి దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

భక్తజన సమ్మోహనం...జగన్మోహినీ అలకారం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుడు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు శుక్రవారం ఉదయం జగన్మోహినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామిని పట్టు పీతాంబరాలతో, బంగారు ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన పారాయణీకులు, పండితులు, అర్చకులు, వేద మంత్రోచ్చరణలు, మూలమంత్ర జపస్తోత్రాలతో మంగళవాయిద్యాలతో ముందు నడుస్తుండగా కోలాట నృత్యాలతో ఉత్సవ సేవ వైభవోపేతంగా సాగింది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ, డాక్టర్ శోభరాజ్ అన్నమాచార్య భావనా వాహిని భక్తి సంగీత విభావరి భక్తులను అలంరించింది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొండపైన నీలిమ ఆసుపత్రి, సాయి సంజీవిని ఆసుపత్రులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.



వివిధ వేషధారణల్లో ఊరేగింపులో పాల్గొన్న చిన్నారులు

పారిశ్రామిక రంగానికి పెద్దపీట

● టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి

చౌటుప్పల్ రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక రంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌లో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా కోఠి రీజనల్ కార్యాలయం, టిఫ్ ఆధ్వర్యంలో మెగా ఎమ్ఎస్ఎంఈ అవుట్ రిచ్ సదస్సును నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎమ్ఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఎంటర్‌ప్రైజెస్) కు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంటు సంస్థ ద్వారా నైపుణ్యతగల కార్మికులను తయారుచేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు ఇవ్వలేదని, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సూచించారు. బ్యాంకులు పారిశ్రామికవేత్తలను ఇబ్బంది పెట్టకుండా రుణాలు అందించాలని కోరారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ బాస్కర్‌రావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో వారం రోజులుగా దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ అవుట్ రిచ్ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణలో 12 పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ కస్టమర్ దగ్గరకే యూనియన్ బ్యాంకు నినాదంతో ఎంఎస్ఎంఈలకు రూ.850 కోట్ల రుణం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఒక్కరోజే రూ.103 కోట్ల రుణం దండుమల్కాపురం పారిశ్రామకవేత్తలకు అందించామని తెలియజేశారు. రెండు లక్షల కోట్ల టర్నోవర్‌తో యూనియన్ బ్యాంకు రెండో స్థానంలో ఉందని చెప్పారు. యూనియన్ బ్యాంకు డీజీఎం కళ్యాణ్‌వర్మ, రవీందర్‌బాబు, టిఫ్ చైర్మన్ సుధీర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి గోపాల్‌రావు, టీఎస్ఐఐసీ జోనల్ అధికారి సంతోషకుమార్, ఇండస్ట్రియల్ ఏడీ విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న నిర్మలజగ్గారెడ్డి

హత్య కేసులో మహిళకు జీవితఖైదు

మిర్యాలగూడలీగల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): బాకీ డబ్బులు అడిగినందుకు కర్రతో తలపై కొట్టి హత్య చేసిన మహిళకు న్యాయస్థానం జీవిత ఖైదు, జరిమానా విధించింది. దామరచర్ల మండల కేంద్రానికి చెందిన మాచర్ల సరస్వతిపై హత్యానేరం రుజువు కావడంతో యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ మిర్యాలగూడ 5వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.వేణి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కేసు వివరాలు ఇలా ఉన్నాయి.... దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన రాయికింది సాంబశివరావు (శివ) దామరచర్లలో ట్రాక్టర్ మెకానిక్ షాపు నిర్వహిస్తుండేవాడు. సాంబశివరావు దామరచర్లకు చెందిన మాచర్ల సరస్వతికి ఆమె కుమార్తె వివాహం కోసం కొంత నగదును అప్పుగా ఇచ్చాడు. ఆ అప్పు తీర్చమని ఆమెను తరుచూ అడుగుతుండేవాడు. ఈ క్రమంలో 2018 ఆగస్టు 27వ తేదీన బాకీ డబ్బుల కోసం వెళ్లిన సాంబశివరావుతో ఆమెకు గొడవ జరిగింది. మద్యం మత్తులో ఉన్న సాంబశివరావును సరస్వతి కోపంతో నెట్టివేయగా అతను కింద పడిపోవడంతో తలకు గాయమైంది. అప్పు ఎగ్గొట్టాలనే దురాలోచనతో ఉన్న సరస్వతి ఇదే అదనుగా భావించి వెదురు కర్రతో తలపై కొట్టి హత్య చేసింది. మృతుడి భార్య రాయికింది సంధ్య ఫిర్యాదు మేరకు అప్పటి వాడపల్లి ఎస్ఐ నగేష్ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు ప్రారంభించగా అప్పటి వాడపల్లి ఎస్ఐ కె.నరసింహారావు, సీఐ రమేష్‌బాబు దర్యాప్తు పూర్తి చేసి సరస్వతిపై హత్యా నేరం కింద కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం సరస్వతే చంపిందని నిర్ధారిస్తూ ఆమెకు జీవిత ఖైదు, జరిమానా విధించింది. ప్రాసిక్యూషన్ తరుపున ఇన్‌చార్జి అడిషన్ పీపీ జి.వెంకటరమణరెడ్డి కేసు వాదించారు. ప్రాసిక్యూషన్‌కు వాడపల్లి కోర్టు కానిస్టేబుళ్ల ఎం.ఏ.యూనస్, జానకిరాములు సహకరించారు.

మధ్యప్రదేశ్‌లో విచారణ

● సైబర్ నేరగాళ్ల కోసం మధ్యప్రదేశ్‌కు వెళ్లిన నకిరేకల్ పోలీస్ బృందం

నకిరేకల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశంకు ఈ నెల 4వ తేదీ రాత్రి మధ్యప్రదేశ్‌కు చెందిన సైబర్ నేరగాళ్లు మహిళతో నగ్నంగా వీడియో కాల్ చేసి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే రాత్రి ఎమ్మెల్యే వీరేశం సైబర్ నేరగాళ్లపై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు నకిరేకల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ లచ్చిరెడ్డి, పోలీస్ బృందం గురువారం మధ్యప్రదేశ్‌కు వెళ్లి శుక్రవారం సైబర్ నేరగాళ్లపై విచారణ వేగవంతం చేస్తున్నట్లు తెలిసింది.

ఎయిమ్స్‌లో అన్ని వైద్యసేవలు అందించాలి

● ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఎయిమ్స్ ఆసుపత్రి భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులో తీసుకురావాలని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్యంకోసం వచ్చిన ఓపీ విభాగంలో క్యూలైన్‌లలో నిలబడిన రోగులతో మాట్లాడి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయానికి వస్తున్నారా? సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్‌భాటియా, మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ అరోరా, డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్ తదితర విభాగాల ప్రధాన అధిపతులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఎయిమ్స్‌లో ఉన్న వైద్య విభాగాలు అందిస్తున్న సేవలు, ఆసుపత్రి పురోగతి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణాలలో జాప్యానికి గల కారణాలను డైరెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ చామల మాట్లాడుతూ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి పూర్తిస్థాయి వైద్య సేవలను అందించాలని సూచించారు. ఉద్యోగ నియామకాలలో అవకతవకలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, విద్య, అర్హతను బట్టి నియామకాలు చేయాలని ప్రథమ ప్రాధాన్యత స్థానికులకు ఇవ్వాలని అధికారులకు సూచించారు.



ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి



మహిళలు సాధికారత దిశగా అడుగులు వేస్తూ ఆయా రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారు. నేడు మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు 'ఆంధ్రజ్యోతి'తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఐకేపీ ద్వారా మహిళాసంఘాలను బలోపేతం



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనేది మా ఆకాంక్ష. మహిళా సంఘం తరఫున ఐకేపీ నిర్వహిస్తాం. తాము మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి, వారికి ఆర్థికంగా స్వావలంబన కోసం రుణాలను ఇప్పిస్తాం. తమ ప్రాంతంలో పీఏసీఎస్ ఉండటంతో ఐకేపీ ధాన్యం కొనుగోళ్లు అప్పగించలేదు. మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోళ్లతో మహిళా సంఘాల నాయకురాళ్లు వ్యాపారం కూడా చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం.

● అరూరి కళమ్మ, వీవోఏ, ఐకేపీ, వెలిమినేడు, చిట్యాల

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. యువతులు, మహిళలు ఇంటి పనులకే పరిమితం కాకుండా ఉద్యోగాలు చేయడం మంచిదే. చదువుకున్నాక ఇంటి వద్ద ఉంటూ లేనిపోని ఆలోచనలు లేకుండా ఉద్యోగ ప్రయత్నం చేయాలి. ఉన్నతంగా చదువుకుని పెళ్ళిళ్లు చేసుకుని బాధపడకుండా ఉద్యోగాలు చేయడం సంతృప్తినిస్తుంది. ఏదో ఒక ఉద్యోగం చేసినా అందులో రాణించడం సంతృప్తిని పొందవచ్చు. ఉద్యోగంతో కుటుంబానికి ఆసరాగా ఉండి కుటుంబ సభ్యులను ఆనందించేలా చేయాలి.

● నాగలక్ష్మి, ఎస్ఐ, వట్టిమర్తి, చిట్యాల

రుణం తీసుకుని కిరాణ వ్యాపారం చేస్తున్నా



మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉంటూ పొదుపు చేసుకున్నాను. అంతేకాకుండా రుణాన్ని పొంది కిరాణం దుకాణం వ్యాపారం చేస్తున్నా. కుటుంబ అవసరాల కోసం వ్యాపారం చేయాలనుకున్నా, చేతిలో డబ్బులు లేకపోవడం ఇబ్బంది కలిగింది. మహిళా సంఘంలో చేరి పొదుపు చేసుకోవడమే కాకుండా సంఘం ద్వారా రుణం తీసుకుని కిరాణం దుకాణాన్ని నడుపుకుంటున్నాను. ఆర్థికంగా ఎదిగేందుకు తనకు మహిళా సంఘం ఎంతో తోడ్పాటునందించింది.

● రాపోలు అండాలు, పెద్దకాపర్తి, చిట్యాల మండలం

మహిళలు ఏ రంగంలోనైనా రాణిస్తారు



మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరు. సందేహం లేదు. సాంకేతికరంగం అందుబాటులోకి రావడంతో అందులోనూ మహిళలు రాణిస్తున్నారు. ఎంతో క్లిష్టమైన పోలీస్ ఉద్యోగం, అంతరిక్షయానంలో కూడా మహిళలు ఆత్మవిశ్వాసంతో పనిచేస్తున్నారు. తాను కూడా ఒక మహిళగా కుటుంబాన్ని చూసుకుంటూ పోలీస్ ఉద్యోగం చేస్తున్నాను. ఎస్ఐగా ఉద్యోగం సాధించి అంచెలంచెలుగా ఎదిగి డీఎస్పీ స్థాయికి వచ్చాను. మహిళలు పోలీసు ఉద్యోగం చేయాలనుకోవడం కొంత ఇబ్బంది పడతారు. పోలీస్ ఉద్యోగం అంటే ఎంతో క్లిష్టమైనది కత్తిమీద సాములాంటిది. అలాంటిది ఇంటిని చూసుకోవడంతో పాటు పోలీసు ఉద్యోగం చేయడం సంతృప్తిని కలిగిస్తుంది

టి. శ్రీలక్ష్మి, (చిట్యాల) డీఎస్పీ, అంబర్‌పేట పీటీసీ

పట్టణ పేదల సంక్షేమానికి
ప్రభుత్వం నిధులు కేటాయించాలి


ఆర్డీవో అశోక్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సీపీఎం జిల్లాకమిటీ సభ్యులు

నల్లగొండ రూరల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): పట్టణ పేదల సంక్షేమానికి బడ్జెట్ నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం, పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం నిర్వహించిన దర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. పట్టణంలో భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలన్నారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి పనులకు కల్పించాలని కోరారు. ఇటీవల నల్లగొండ పరిసర ప్రాంతాల్లోని పలు గ్రామాలను నల్లగొండ మునిసిపాలిటీలో కలిపినట్లు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల్లో కూలీపై ఆధారపడి జీవిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ కూలీలుగా ఉన్న వారికి ఉపాధి పోగా వారి కుటుంబాలు గడపలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారికి ఉపాధి కల్పించాలని లేనిచో పేదలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లావణ్య, శ్రీవాణి, దేవిక, లింగమ్మ, ఎల్లమ్మ మధుసూదన్, సుకన్య, సునీత, ప్రమీల, జయమ్మ, అంజయ్య, సరస్వతి, కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 27మంది గైర్హాజర్

మర్రిగూడ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం జరిగిన ఆంగ్లం పరీక్షకు 27మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్లు శివ స్వరూపరాణి, సంతోష్‌కుమార్ తెలిపారు. కేజీబీవీ, ఆదర్శ మోడల్ స్కూల్‌లో రెండు పరీక్ష కేంద్రాల్లో కలిసి 336మంది హాజరు కావాల్సి ఉండగా 27మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు తెలిపారు.

రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, మార్చి7, (ఆంధ్రజ్యోతి): చిట్యాల మునిసిపాలిటీ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రజలు రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ వీరేందర్ కోరారు. అనుమతి లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు ఈ నెల 31వ తేదీ వరకు రెగ్యులరైజ్ చేసుకుంటే రెగ్యులరైజ్ రుసుములో 25శాతం రాయితీ లభిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పొగబెడుతున్నారు


చందనపల్లి సమీపంలో ఏర్పాటుచేసిన డంపింగ్‌యార్డు

- మంచులా గ్రామాలను కమ్ముతున్న పొగ
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- ప్రజలకు శాపంగా మారిన అధికారుల నిర్లక్ష్యం

నల్లగొండరూరల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): చెత్త డంపింగ్ యార్డు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను తగల బెడుతుండటంతో వచ్చే పొగతో రోగాల బారిన పడుతున్నారు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చందనపల్లి, ఖాజీరామారం, శేషమ్మగూడెం గ్రామాల్లోని ప్రజలు నిత్యం విషవాయువును పీల్చుతూ జీవనం సాగిస్తున్నారు. మండలంలోని చందనపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డు వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో సేకరించిన తడి, పొడి చెత్తను ట్రాక్టర్, ఆటోలలో సేకరించి నిత్యం 90వాహనాల ద్వారా చెత్తను సేకరిస్తున్నారు. ఇలా సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తను, ఇతర ప్లాస్టిక్, ఇతర సామగ్రిని వేరు చేసి వేర్వేరుగా నిల్వ చేస్తారు. ఇందులో కొంత వ్యర్థపదార్థాలను విద్యుత్ యం త్రం ద్వారా దహనం చేస్తున్నారు. మిగిలిన చెత్త ను కుప్పలుగా పోసి వాటిని దహనం చేస్తున్నా రు. దీంతో పెద్దఎత్తున పొగ వచ్చి సమీపంలో ఉన్న రోడ్డును కమ్ముకొని చీకటిగా మారుతోంది. ఆ రహదారిపై వస్తున్న రాకపోకలు సాగించే వాహనదారులకు రోడ్డు కనిపించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా ఈ పొగ సమీప గ్రామాలను కూడా కమ్మేస్తోంది. గ్రామాల్లో పొగతో పాటు నల్ల దుమ్ము కూడా గ్రామాల్లోకి వస్తుంది. దీంతో గ్రామాల్లోని ప్రజలు ఈ గాలిని పీల్చి అనేక రోగాల బారిన పడుతున్నారు. శ్వాసకోశ, ఇతర వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలే కాకుండా మూగజీవాలు కూడా ఈ గాలిని పీల్చి అనారోగ్యం బారిన పడుతున్నాయి. ఈ పొగ ద్వారా వచ్చిన నల్లటి దుమ్ము పొలాల్లో పేరకుపోవడం వల్ల పంటల దిగుబడి కూడా తగ్గుతోంద ని పలువురు రైతులు వాపోతున్నారు. నల్లగొండ మునిసిపాలిటీ నుంచి తీసుకువచ్చిన చెత్తను నిత్యం రాత్రి సమయంలో కాల్చుతున్నారు. దీంతో సమీపంలో 600మీటర్ల దూరంలో ఉన్న గ్రామాల్లో పెద్ద ఎత్తున్న పొగతో గ్రామాలను కమ్ముకుంటున్నాయి. అంతేకాక పొగతో పాటు దుర్వాసన కూడా రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు ఇంటి పరిసరాల్లోకి రాలేని పరిస్థితి నెలకొంది. ఈ విషయం పై డంపింగ్ నిర్వహణ అధికారులను ఈ విషయంపై వివరణ కోరగా పొగ రాకుండా చెత్తను వేరు చేస్తున్నామని తెలిపారు. రాత్రి సమయం లో పొగ వస్తుందని, ప్రజల పడుతన్న ఇబ్బందుల గురించి అడగడంతో మాకు తెలవకుండా ఎవరో నిప్పు పెడుతున్నారని తెలిపారు.

గ్రామంలో బతకలేక పోతున్నాం



రాత్రి కాగానే పెద్ద ఎత్తున నల్లగా పొగ వస్తుంది. ఆ గాలి పీల్చిన దగ్గర నుంచి తల నొప్పి వస్తుంది. ఊపిరితిత్తుల్లోకి పొగ పోవడం వలన ముక్కులు, చెవులలో నల్లగా పెరుకపోతుంది. రెండు మూడు రోజులకు ఒకసారి ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుంది.

- సుంకరి కళమ్మ, ఖాజిరామారం

సంపాదించినది ఆస్పత్రికే పెడుతున్నాం



పొగ కారణంగా ఇళ్లల్లో పెద్ద ఎత్తున దోమలు పెరుగుతున్నాయి. దీంతో రోగాలు వచ్చి ఇంట్లో ఉన్న వారందరికీ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది. ఇంటిల్లి పాది కష్టపడి వచ్చిన డబ్బు లు రోగాలకు, నొప్పులకే సరిపోవడం లేదు.

- సుంకరి మల్లేశ్వరి, ఖాజీరామారం

జీపీ కార్మికులకు వేతన బకాయిలను చెలించాలి


చండూరు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

కనగల్, మునుగోడు, చండూరురూరల్, మార్చి 7(ఆంధ్రజ్యో తి): జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలను అందించాలని సీఐటీయూ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి డిమాండ్ చే శారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొ ని మాట్లాడారు. రెండు నెలలుగా కార్మికులకు జీతాలకు అందక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అర్హులందరినీ పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ.26 వేలను అందజేయాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు నర్సింహ, మధు, మంజు ల, కిరణ్, వెంకన్న, పాండు, రాములు, నగేష్, రమేష్, చంద్రకళ, పాండు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

● మునుగోడులో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ, జీపీ కార్మికుల యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

● చండూరులో సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు గ్రీన్‌చానల్ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాంపల్లి శంకర్, ఉపాధ్యక్షులు వెంకటాచారి, భిక్షమయ్య, దాసరి కృష్ణయ్య, నాగిళ్ల లక్ష్మయ్య, నాగేష్, రాములు, యాదయ్య, రాజు, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి కోటేశ్వర్‌రావు

కట్టంగూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సాగు నీటి, తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి వి.కోటేశ్వర్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని, భూగర్భజలాలు అడగంటిపోతున్న తరుణంలో రాబోయే మూడు నెలలకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఇరిగేషన్, మిషన్ భగరీథ శాఖ అధికారులు పలు సూచనలు చేశారు. రిపేరులో ఉన్న బోర్లను వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీవో చింతమల్ల చలపతి, పలుశాఖల ఏఈలు అశోక్, నవీన్, రాజశేఖర్ రెడ్డి, హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

వైభవంగా అమ్మవారి కల్యాణం

గట్టుప్పల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని నామాపురం గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారి సతీమణి లక్ష్మి అమ్మవారికి ఒడి బియ్యం, పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణంలో నాయకులు సంపత్, రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ మహాసభను విజయవంతం చేయాలి

నాంపల్లి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈ నెల 9వ నిర్వహించే అఖిల భారత పద్మశాలీ 17వ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కోట రఘునందన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ మహాసభను పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గోలి కృష్ణ, సంపం గణేష్, గుర్రం శ్రీరాములు, భరతయ్య, వెంకటేశ్వర్లు, గణేష్, కిరణ్ పాల్గొన్నారు.

గుజ్జ గ్రామానికి బస్సులు పునరుద్ధరించాలి

నల్లగొండ రూరల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బ స్సులు పునరుద్ధరించాలని సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నారి ఐలయ్య, బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజనర్‌కు శుక్రవారం వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రా మానికి గతంలో నార్కట్‌పల్లి డిపోకు చెందిన బస్సులు న డిపేవారని, వాటిని యథావిధిగా నడపాలని కోరారు. కా ర్యక్రమంలో సీపీఎం నారాయణపురం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, గుజ్జ మాజీ సర్పంచ్ చాడ నరసింహ, ఉప సర్పంచ్ వెలిజాల గోపిక, రైతు సంఘం నాయకులు బొమ్మగాని శంకరయ్య, మహిళా సంఘం నాయకురాలు కుకుడాల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హింసను వ్యతిరేకించాలి

● పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

నకిరేకల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకించి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం పోరాడాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్‌లో శుక్రవారం జరిగిన సంఘం సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. ప్రధాని మోదీ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో మహిళలకు సమాజంలో గౌరవం తగ్గిందన్నారు. హంస ఫౌండేషన్ ఛైర్మన్ చెరుకు లక్ష్మి మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరుగుతున్న అందాల పోటీలను అడ్డుకున్నప్పుడే మహిళలకు సరైన గుర్తింపు ఉంటుందన్నారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ మహిళలను చైతన్య పరిచేందుకు 8వ తేదీ వరకు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంను పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వజ్జూరు ఉపేంద్ర, అంబటి చిరంజీవి, సిలివేరు సునిత, కప్పల ఉపేంద్ర, నాగమణి, సునీత, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్పాట్ వాల్యూయేషన్ రెమ్యూనేషన్‌ను చెల్లించాలి


వినతిపత్రం అందజేస్తున్న టీఆర్‌టీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జనార్దన్, పరమేష్

నల్లగొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): గత సంవత్సరం ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యూయేషన్ రెమ్యూనేషన్‌ను వెంటనే చెల్లించాలని లేనిచో ఈ ఏడాది స్పాట్‌ను బహిష్కరిస్తామని టీఆర్‌టీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్దన్, తరాల పరమేష్ యాదవ్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం డీఈవో కార్యాలయంలోని పరీక్షల విభాగం ఏసీ యూసుఫ్ షరీఫ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యూయేషన్ చేసిన ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్‌లకు రెమ్యూనేషన్ ఏడాది గడుస్తున్నా చెల్లించలేదని అన్నారు. గతేడాది స్పాట్ వాల్యూయేషన్ రెమ్యూనేషన్ డబ్బులను తక్షణమే చెల్లించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.కృష్ణ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో నారీశక్తి

(3వ పేజీ తరువాయి)

కుటుంబాలకు ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉండగా, 15,98,127 మంది కూలీలు నమోదై ఉన్నారు. వీరిలో 7,91,620 మంది పురుషులుండగా, 8,06,507 మంది మహిళా కూలీలు ఉన్నారు. అయితే ఉపాధి హామీ పథకం పనులు ప్రధానంగా ఏప్రిల్ మాసం నుంచి ముమ్మరంగా సాగుతాయి. దీంతో ప్రతీ రోజు సగటున 3.74లక్షల మంది కూలీలు పనులకు హాజరవుతుంటారని అధికారులు చెబుతున్నారు. అందుల్లో 70శాతం మంది మహిళా కూలీలే పని ప్రదేశాలకు వస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరంతా కష్టపడడంతో దినసరి వేతనాల కింద ఉపాధి నిధుల ఖర్చు జరిగితే గ్రామాభివృద్ధికోసం 15శాతం ఉపాధిహామీ నిధులు మంజూరై సీసీరోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం పక్కాభవనం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ వంటి అభివృద్ధి పనులు చక్కబడుతున్నాయి. అయితే ఉపాధి హామీపథకాన్ని వినియోగించడంలో మహిళా కూలీలు ముందుండడంతో ఈ నిధుల మంజూరు సాధ్యపడుతుండగా, గ్రామాభివృద్ధిలో నారీమణులపాత్ర పరోక్షంగా కనిపిస్తోంది.

రూ.92కోట్ల నిధులొచ్చాయి

మెటీరియల్ కాంపొనెంట్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.92కోట్ల ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. ఉపాధిహామీ పథకం కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మంజూరైన లేబర్ బడ్జెట్‌ను 82శాతానికి పూర్తిచేయడం జరిగింది. కూలీల వేతనాల చెల్లింపు కింద ఖర్చుచేసిన నిధుల ఆధారంగా మెటీరియల్ కాంపొనెంట్ కింద 15శాతం నిధులు గ్రామాభివృద్ధికి కేటాయించడం జరుగుతోంది. ఈ వార్షిక సంవత్సరంలో ఖర్చుచేసిన ఉ పాధి నిధుల ఆధారంగా రూ.32.59కోట్ల నిధులు ఖర్చుచేయాల్సి ఉంది. మండలానికి సగటున రూ.కోటి వరకు అభివృద్ధి నిధులు మంజూరు కాగా, సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఖర్చుచేస్తున్నాం.



● శేఖర్‌రెడ్డి, డీఆర్‌డీవో, నల్లగొండ

మహిళా కూలీల పాత్ర కీలకమైంది

ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకోవడంలో పురుషులకంటే మహిళా కూలీల పాత్ర కీలకంగా ఉంది. పని ప్రదేశాల్లో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతోంది. ఏటా ప్రతీ రోజు పనులకు హాజరయ్యే కూలీల్లో ఎక్కువమంది వారే ఉంటూ లేబర్ బడ్జెట్ వినియోగంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. మహిళా కూలీలు కష్టపడడంతోనే కంపొనెంట్ నిధులుమంజూరై గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయి.



● జి.తులసి, ఫీల్డ్‌అసిస్టెంట్, వేములపల్లి

మహిళా సాధికారతకు ఇలా

(3వపేజీ తరువాయి)

సివిల్స్ ప్రిపేరయ్యేవారికోసం '71 టూ 51- మైజర్నీ ఫ్రం ఫెయిల్యూర్ టూ ఐఏఎస్' పుస్తకం

సివిల్స్ సర్వీసెస్‌కి ప్రిపేరయ్యే విద్యార్థులకు ఉపయోగపడాలనే లక్ష్యంతో పలు సూచనలు, మార్గదర్శకాలతో ఆమె '71 టూ 51-మైజర్నీ ఫ్రమ్ ఫెయిల్యూర్ టూ ఐఏఎస్' పేరుతో ఓ పుస్తకం రాశారు. జనరల్ స్టడీస్, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్, మాక్‌టెస్ట్‌ల సాధన, సమకాలీన అంశాలపై లోతైన విశ్లేషణలను ఆమె అందులో పొందుపరిచారు. తన అనుభవాలు కొందరికైనా ఉపయోగపడాలని ఈ పుస్తకం రాయడం వెనక ఉన్న ఉద్దేశ్యమని ఆమె పేర్కొంటున్నారు. ఈ పుస్తకం అమెజాన్ ట్రెండింగ్ బుక్‌లలో ఒకటిగా నిలిచింది.

ఎక్కడ పనిచేసినా మహిళా సాధికారతపైనే ప్రధాన దృష్టి

కలెక్టర్‌గా ఎక్కడ పనిచేసినా ఇలా త్రిపాఠి మహిళాసాధికారత, మహిళల ఆరోగ్యం, బాలికా విద్యపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. ములుగు కలెక్టర్‌గా ఉన్నప్పుడు తల్లి పాల ఆవశ్యకతపై, పోషణ మీద దృష్టి సారించారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో అక్కడ మహిళల్లో రక్తహీనత, పోషకాహార లోపం గుర్తించి, వాటిని తట్టుకునేందుకు వీలుగా 13 రకాల పోషక పదార్థాలతో పోషణ్ పొట్లీ అనే బలవర్ధక ఆహారాన్ని అందించే పథకాన్ని జీసీసీ ద్వారా బాలింతలకు, మూడేళ్లలోపు పిల్లలకు ఇప్పించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కార్యాచరణ అమలు చేశారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలోనూ కేజీబీవీ పాఠశాలలు, మహిళా సంఘాల పరిపుష్టికి, మహిళలకు ఉపాధి. ప్రోత్సాహకమిచ్చే కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయిస్తున్నారు. మొత్తంగా మహిళా సాధికారతను నిరంతరం మనసులో పెట్టుకొని పనిచేస్తూ మహిళాలోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.


నిందితుడిని శిక్షించాలి

మునుగోడు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని సీ ఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం పీహెచ్‌సీ ఆశా వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలపై ప్రభుత్వం కఠిన వైఖరి ప్రదర్శించాలని కో రారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ నాయకులు నిర్మల, నాగమణి, కమల, కవిత, ఇందిరమ్మ, లక్ష్మి, ధనలక్ష్మి, మల్లేశ్వరి, మ మత తదితరులు పాల్గొన్నారు.

మాధవికి ఉమెన్ ఇన్‌స్పైరింగ్ అవార్డు

చిట్యాల, మార్చి7(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాన్‌ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ వారు చిట్యాల జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం గోగికార్ మాధవికి ఉమెన్ ఇన్‌స్పైరింగ్ ఎక్స్‌లెన్సీ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు అందజేశారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళలకు ఈ సంస్థ అవార్డులు అందజేస్తుంది. అందులో భాగంగా విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన మాధవికి ఈ అవార్డు లభించింది.

ఆంధ్రజ్యోతి
Happy Women's Day
*** ఇఫ్తార్ : 6.30 | సహర్ : 5.07 (ఆదివారం)
ANDHRAJYOTHY



నల్లగొండ
3
శనివారం 8 మార్చి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	18004251442
యాదాద్రి	1800 425 7106
సూర్యాపేట	1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.112	175	200
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.5 | కనిష్ఠం 20.4





పల్లె టూ పట్టణం నారీమణులు చేయలేని పనంటూ ఏదీ లేదు. గృహిణిగా, పిల్లలకు తల్లిగా, భర్తకు చేదోడుగా ఉంటూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఇంటి పనులకుతోడు వ్యవసాయ పనులు, కఠినమైన ఉద్యోగ బాధ్యతలు సైతం నిర్వర్తిస్తూ కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలుస్తున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం ప్రత్యేక కథనాలు

లోపలి పేజీల్లో..



ఉపాధిలో.. నారీశక్తి

- పనిహాజరులో వారిదే పైచేయి
- ఉమ్మడిజిల్లాలో 8 లక్షల మందికి పైగా మహిళలకు జాబ్‌కార్డు

ఇంటి నాలుగు గోడల మధ్య నుంచి ఆమె బయటపడి కుటుంబ పోషణలో సగభాగమై శ్రమిస్తోంది. పురుషులతో సమానంగా అడుగులేస్తూ దొరికిన ప్రతీ అవకాశాన్ని వదలకుండా దూసుకెళ్తోంది. సంక్షేమపథకాలే కాదు శ్రమైక జీవనంలోనూ ముందుంటోంది. అవకాశం ఏదైనా కావచ్చు.. అందిపుచ్చుకొని ఆర్థికాభివృద్ధిలో ఆమె పాత్ర కచ్చితంగా కనిపిస్తోంది. ప్రతీ పల్లెలోనూ వలసల నివారణకు అమలులోకి తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలులో నారీమణులుకీలక పాత్ర పోషిస్తున్నారు. పని ప్రదేశాల్లో ఎక్కడ చూసినా వారి సం ఖ్యాబలమే ఎక్కువగా కనిపిస్తోంది. జిల్లాకు మంజూరైన ఉపాధి నిధులను ఖర్చు చేయడంతో వచ్చే 15శాత మెటీరియల్ కాం పొనెంట్ నిధులు దక్కించుకునేందుకు వారు ఏటా చెమటోడ్చుతున్నారు. ఫలితంగా ప్రతీ మండలానికి ఏటా కనీసం కోటి రూపాయల ఈజీఎస్ నిధులు మంజూరై పల్లె అభివృద్ధికి ఖర్చవుతున్నాయి.

- (ఆంధ్రజ్యోతి,మిర్యాలగూడ అర్బన్)

ఉపాధిహామీ పథకం వినియోగంలో నారీమణులు తమ శక్తి యుక్తులను ప్రదర్శించి పరోక్షంగా గ్రామాభివృద్ధికి బాసటగా నిలుస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పురుషులకంటే మహిళలు ఉపాధిహామీ పథకాన్ని అత్యధికంగా వినియోగించుకుంటున్నారు. ఈ పథకం కింద గ్రామాల్లో జరిగే ప్రతీ పనికి హాజరై అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. ఏటా వేసవి సీజన్‌లో జరిగే పనులకు హాజరయ్యేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్న నేపథ్యంలో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతున్నట్లు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్) గణాంకాలు చెబుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో రూ.422కోట్ల నిధులు

గ్రామీణ ప్రాంతంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధిహామీ పథకం వర్తింపజేసేందుకు అధికారయంత్రాంగం కృషిచేస్తోంది. 2024-25ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో రూ.422 కోట్ల నిధులను ఇప్పటికే కూలీల వేతనాల కోసం ఖర్చుచేశారు.నల్లగొండ జిల్లాలో 3,59, 768 జాబ్‌కార్డుల్లో 7,64,390 మంది కూలీలు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో ప్రతీ కుటుంబానికి 100రోజుల పని కల్పించేందుకు 82,22,218 పనిదినాలు మంజూరుకాగా, 63,8 8,894 పనిదినాలు పూర్తిచేసి రూ.193 కోట్ల నిధుల వినియోగం జరిగింది. సూర్యాపేట జిల్లాలో 2,62,632 కుటుంబాలకు జాబ్‌కార్డులు, 5,70, 256మంది కూలీలు ఉండగా, 65,17,562 పనిదినాలకు 51,12,894 పనిదినాలు ఉపయోగించి రూ.154కోట్ల నిధులు సద్వినియోగం చేసుకున్నారు. యాదాద్రి జిల్లాలో 1,43,220 కుటుంబాలకు జాబ్‌కార్డు, 2,85, 316మంది కూలీలు ఉండగా, 24,87,832 పనిదినాలను వినియోగించుకోగా రూ.75కోట్ల నిధులు ఖర్చుచేశారు. దీంతో ఉమ్మడి జిల్లాకు మెటీరియల్ కాంపొనెంట్ ఫండ్‌కింద 15శాతం ఈజీఎస్ నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి ప్రాతిపదికన మండలాల వారీగా ఆయా నిధులను వెచ్చించి ఈ నెలాఖరునాటికి ఖర్చు చేసేందుకు అధికారులు కృషిచేస్తున్నారు.

మహిళా కూలీలే అధికం..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7,65,620...

- మిగతా 6వ పేజీలో...





మహిళా సాధికారతకు ఇలా

పట్టుదలగా చదివి.. ఐఏఎస్ కల నెరవేర్చుకుని

- స్వీయ అనుభవంతో సివిల్స్‌కు ప్రిపేరయ్యేవారికోసం పుస్తకం
- మహిళా సాధికారతే అంతర్లీన సూత్రం

బాలికావిద్యకు, మహిళాసాధికారతకు నిరంతర తోడ్పాటు అందించడమే అంతర్లీన సూత్రంగా పనిచేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి అనతికాలంలోనే తనదైన ముద్ర వేశారు. నిత్యం కాళ్లకు బలపంకట్టుకొని జిల్లా అంతటా పర్యటిస్తూ.. ఎక్కడికి వెళ్లినా బాలికల విద్య, పోషకాహారం, మహిళల సాధికారత అంశాలను పర్యవేక్షిస్తున్నారు. అందుకోసం తన శక్తిని, యుక్తిని ఉపయోగించి మహిళాలోకానికి తోడ్పాటునందిస్తూ స్ఫూర్తిని రగిలిస్తున్నారు. నల్లగొండ కలెక్టర్‌గా స్వల్పకాలంలోనే మంచి పేరు తెచ్చుకున్న ఆమె పయనం మహిళలందరికీ స్ఫూర్తిదాయకం.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)


ఇలా త్రిపాఠి

ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌కు చెందిన ఇలా త్రిపాఠికి చిన్నప్పటి నుంచి దేశంలోని అత్యున్నతమైన ఉద్యోగం చేయాలనే ఆకాంక్ష ఉండేది. పేదలకు ఉన్నత స్థాయిలో సేవలందించడమే ఏకైక లక్ష్యంగా, ఆడపిల్లలు బాగా చదువుకునేందుకు వీలైనంతమేర తోడ్పాటునందించాలంటే అది సివిల్ సర్వీసెస్ ద్వారానే సాధ్యమని నమ్మిన ఆమె ఐఏఎస్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆమె బాల్యంలో యూపీలోని అభిషేక్ ప్రకాష్ అనే ఐఏఎస్ అధికారిని అందరూ ఎంతగానో గౌరవించేవారని, ఆయనలా ప్రజల్లో పేరు సంపాదించాలనే కోరికను తన తండ్రితో చెప్పినప్పుడు కష్టపడి చదివి సివిల్స్‌లో ర్యాంక్ సాధిస్తే ఐఏఎస్ అయి ప్రజలకు ఆయనలా సేవలందించవచ్చని సూచించారు. ఆ స్ఫూర్తితోనే సివిల్స్ రాశానని ఆమె పలు సందర్భాల్లో పేర్కొన్నారు. అయితే ఆమెకు ఐఏఎస్ అంత సులభంగా దక్కలేదు. ఢిల్లీలోని అలీగంజ్‌లోని మాంటిస్సోరీ స్కూల్‌లో ప్లస్‌టూ వరకు చదివిన ఆమె, నోయిడాలోని జేపీ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ నుంచి బీటెక్ (ఐటీ) పూర్తిచేశారు. బీటెక్ మూడో ఏడాదిలోనే లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేశారు. 2013లో గ్రాడ్యుయేషన్ పూర్తవగానే, 2015వరకు సుమారు రెండున్నరేళ్ల మైక్రోవేవ్ ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్‌లో ఫైనాన్షియల్ కన్సల్టెన్సీగా కెన్యాలోని నైరోబీలో ఉద్యోగం చేశారు.

తన జీవిత లక్ష్యం సివిల్స్‌కి ప్రిపేరవడం కోసం 2015లో ఆ ఉద్యోగం వదిలేసిన ఆమె సొంతంగానే కష్టపడి నోట్స్ ప్రిపేర్ చేసుకుంటూ సీనియర్లతో చర్చిస్తూ సివిల్స్ పరీక్షలకు సిద్ధమయ్యారు. మొదటి ప్రయత్నంలో 71 మార్కులు సాధించారు. ఆ ప్రయత్నం విఫలమవడంతో రెండో ప్రయత్నంలో కష్టపడి ఆలిండియా 51వ ర్యాంకు సాధించి తన కలను నెరవేర్చుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లా అయిన నల్లగొండకు కలెక్టర్‌గా సమర్థంగా పనిచేస్తూ భేష్ అనిపించుకుంటున్నారు.

- మిగతా 6వ పేజీలో...

సూర్యాపేట జిల్లా ఎస్పీగా నరసింహ

భువనగిరి డీసీపీగా అక్షాంశ్‌యాదవ్


ఎస్పీకె. నరసింహ, డీసీపీఅక్షాంశ్ యాదవ్

సూర్యాపేటక్రైం, భువనగిరి టౌన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా ఎస్పీగా కె.నరసింహను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్‌ప్రీత్‌సింగ్‌కు డీఐజీగా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఇప్పటి వరకు పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న కె.నరసింహను నియమించారు. కాగా, ఆయన స్వగ్రామం చండూరు మండలం. గతంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వద్ద ఆయన ఓఎస్డీగా కూడా విధులు నిర్వహించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్ డీసీపీగా 2019 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అక్షాంశ్‌యాదవ్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన డీసీపీ ఎం.రాజేష్ చంద్ర కామారెడ్డి ఎస్పీగా బదిలీ అయ్యారు. రెండున్నర ఏళ్లుగా భువనగిరి డీసీపీగా విధులు నిర్వహించిన రాజేష్‌చంద్ర బదిలీ కావడంతో ఆయన స్థానంలో హైదరాబాద్ సెంట్రల్‌జోన్ డీసీపీగా ఉన్న అక్షాంశ్ యాదవ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో ఒకరు మృతి చెందిన కేసును దర్యాప్తు చేస్తూ పుష్ప-2 హీరో అల్లు అర్జున్‌ను అరెస్టుచేసి అందరి దృష్టిని ఆయన ఆకర్షించారు. అక్షాంశ్‌యాదవ్, బదిలీపై వెళ్తున్న రాజేష్‌చంద్ర ఇరువురు కూడా హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేస్తూనే భువనగిరి జోన్ డీసీపీగా బదిలీపై రావడం గమనార్హం.

జనరిక్ మందులు కూడా మంచివే

డీఎంహెచ్‌వో


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చిట్యాల, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): జనరిక్ మందులు కూడా మంచివేననీ, వాటిపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. జన ఔషధి దినోత్సవం సందర్భంగా చిట్యాలలో జనరిక్ మందులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జనరిక్ మందుల్లో ఉండే ఔషధమే ప్రముఖ కంపెనీల మందుల్లో కూడా ఉంటుందన్నారు. జనరిక్ మందులు నాణ్యమైనవే గాక, అతి తక్కువ ధరకు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, డీటీసీవో కళ్యాణచక్రవర్తి, స్థానిక వైద్యాధికారి ఈ.వెంకటేశం, రవి, సత్యనరేష్, సీహెచ్‌వో నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీఎస్‌వోగా హరీష్

- జూనియర్‌కు బాధ్యతలపై పలువురి అసంతృప్తి
- డీఎస్‌వో పోస్టుకు ఓ వైపు పైరవీలు, మరో వైపు వెనకంజ
- ఆసక్తికరంగా జిల్లా పౌరసరఫరాలశాఖ తీరు

నల్లగొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా పౌరసరఫరాలశాఖ ఇన్‌చార్జి డీఎస్‌వోగా పౌరసరఫరాల సంస్థ డీఎం హరీష్‌కు బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డీఎస్‌వోగా పనిచేసిన వెంకటేశ్వర్లు గత నెల 28న ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో ఆయన స్థానంలో వారం రోజులకు పైగా ఎవరినీ నియమించకుండా, ఎవరికీ ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వకుండా నెట్టుకొస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం 'డీఎస్‌వో పోస్టు కోసం జోరుగా పైరవీలు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. ఈ కథనం జిల్లా పౌరసరఫరాలశాఖతో పాటు రాష్ట్ర శాఖలో సైతం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇన్‌చార్జీగా హరీష్‌కు బాధ్యతలు ఇవ్వడంపై సంబంధిత శాఖలో సీనియర్లు అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. గతంలో పలు జిల్లాల్లో ఇన్‌చార్జి డీఎస్‌వోగా పనిచేసిన ఓ అధికారి ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో పౌరసరఫరాల శాఖలో ఉన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు సంబంధిత అధికారికి బాధ్యతలు అప్పగించకుండా, జూనియర్ అధికారికి ఏ విధంగా బాధ్యతలు అప్పగించారనే చర్చ విస్తృతంగా చర్చ సాగుతోంది.

ఏ శాఖలోనైనా ఉన్నతాధికారి ఉద్యోగ విరమణ పొందినా, లేదా బదిలీ అయినా ఆయన తరువాత అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగిస్తారు. లేదంటే ఇతర జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన వారికి పోస్టింగ్ ఇస్తారు. దీనికి తోడు గెజిటెడ్ అధికారికి ఇన్‌చార్జి డీఎస్‌వో పోస్టు ఇవ్వాల్సి ఉండగా, గెజిటెడ్ హోదా లేని వ్యక్తి పోస్టు ఇచ్చినట్లు చర్చ సాగుతోంది. ఇక డీఎస్‌వో పోస్టుకోసం ముగ్గురు అధికారులు తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్నా, నల్లగొండ జిల్లా పరిస్థితులు అంత అనుకూలంగా ఉండవని, ఇక్కడ ధాన్యం కొనుగోలుతో పాటు మిల్లర్లతో సమస్యలు వంటివి తలనొప్పులు ఉంటాయని వారు వెనకంజ వేస్తున్నట్లు సమాచారం. మొత్తానికి పౌరసరఫరాలశాఖలో పరిణామాలు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతున్నాయి.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సంకల్పంతోనే కృష్ణా జలాలు

డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి


రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంకల్పంతోనే మునుగోడు మండలానికి కృష్ణా జలాలు వచ్చాయని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రత్తిపల్లి, గంగోరిగూడెం, పులిపల్పుల గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని చెరువులోకి బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు నుంచి నీరు రావడానికి మునుగోడు ఎమ్మెల్యే తన సొంత నిధులతో కాల్వ తవ్వించారన్నారు. రత్తిపల్లి, గంగోరిగూడెం, పులిపల్పుల గ్రామాలకు కృష్ణా జలాలు అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమనపల్లి సైదులు, ఉపాధ్యక్షుడు దోటి నారాయణ, రత్తిపెల్లి మాజీ సర్పంచులు కోట్ల నర్సిరెడ్డి, మాదగోని రాజేష్ గౌడ్, రైతు సంఘం నాయకులు బొల్లురి నరసింహ, గుత్తా రాజిరెడ్డి, గోపగోని పాపయ్య, బొమ్మగాని భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు కుంకుమ పూజ


ఎల్లమ్మకు హారతి ఇస్తున్న అర్చకస్వామి

కనగల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం ఫాల్గుణ మాసం శుద్ధ అష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నిజాభిషేకాలు, దుర్గాదేవి సహస్రనామాలతో విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. చీరసారె, ఒడి బియ్యం సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. వైదిక కార్యక్రమాలు ఆలయ ముఖ్య అర్చకుడు నాగోజు మల్లాచారి ఆధ్వర్యంలో కొనసాగాయి.


స్థానిక సమస్యలపై ప్రజా పోరాటం

నకిరేకల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించేందుకు నాయకులు గ్రామాల్లో పర్యటించాలన్నారు. సమావేశంలో వంటెపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు మర్రి వెంకటయ్య, ఎరుకల అంజయ్య, వంటెపాక కృష్ణ, స్వరూప, అర్యుకనపల్లి సైదులు, నర్సింహ్మ, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్టుపై విద్యుత్ కేబుళ్లకు టెండర్

రూ.82.24లక్షల వ్యయం

నాగార్జునసాగర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల వరప్రదాయిని, బహుళార్థ సాధక ప్రాజెక్టు అయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఎడమ వైపున నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శ్రీధర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రాజెక్టుపై కంట్రోల్‌రూం, లిఫ్ట్‌రూం, గ్యాలరీలల్లో, క్రస్ట్ గేట్లపై ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కేబుల్ ప్యానళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో వాటిని తొలగించి నూతన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కేబుల్ ప్యానళ్ల ఏర్పాటు చేసేందుకు టెండర్ దాఖలు చేయాలని ఎస్ఈ కోరారు.



రూ.82,24,085 వ్యయంతో పనులు చేపట్టడానికి టెండర్‌లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు టెండర్ దాఖలు చేయవచ్చన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

హాలియా, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పోలపల్లి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. అతనిది నిరుపేద కుటుంబ కావడంతో గ్రామ మహిళ సంఘాలు రూ.10వేలు సేకరించి శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు. కార్యక్రమంలో ఏపీఎం కళావతి, సీసీ నర్సింహాచారి, అలుగొల కృష్ణారెడ్డి, సురేష్, సైదమ్మ, లలిత, మంగమ్మ, సామ్రాజ్యం, సలోని, దేవకమ్మ, శశికళ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో భాగస్వాములు కావాలి

మిర్యాలగూడ టౌన్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో భాగస్వాములు కావాలని మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలోని పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించనున్న మహిళా దినోత్సవ వేడుకలకు పట్టణ మహిళలు తరలివెళ్లాలని కోరారు.

చేతి వృత్తులతో రాణిస్తున్న గిరిజనులు

● సంప్రదాయ దుస్తులు తయారు చేస్తూ రాష్ట్రస్థాయి గుర్తింపు పొందుతున్న మర్రిచెట్టు తండా మహిళలు



(ఆంధ్రజ్యోతి- దేవరకొండ) పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ సత్తా చాటుతున్నారు దేవరకొండ మండలం మర్రిచెట్టు తండాకు చెందిన గిరిజన మహిళలు. వారి సంప్రదాయ దుస్తులు, అల్లికలు, చేతివృత్తులతో తయారుచేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీర్తి గడిస్తున్నారు. మర్రిచెట్టుతండాకు చెందిన 150 మంది గిరిజన మహిళలు బంజార వస్తువులు, దుస్తులను సూది దారంతో అల్లికలు తయారు చేసి మార్కెట్‌లో విక్రయి స్తున్నారు. దీంతో గిరిజనులు సంప్రదాయ పద్ధతిలో తయారుచేసిన గిరిజన వస్త్రాధారణ దుస్తులు, బ్యాగులు జిల్లా, రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్లలో ప్రదర్శనలు నిర్వహించి ప్రశంసలు పొందుతున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరిగిన గ్రామీణ భారత్ మహోత్సవంలో మర్రి చెట్టు తండా గిరిజనులు తయారుచేసిన వస్తు వులు, దుస్తులు ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్‌లో విజయవాడ కలెక్టర్ లక్ష్మీషా పాల్గొని గిరిజనులు తయారు చేసిన వస్తువులను, దుస్తులను పరిశీలించి ప్రశంసించారు. దీంతోపాటు హైదరాబాద్ రవీంద్రభారతి, న్యూఢిల్లీలో జరిగిన పలు ఎగ్జిబిషన్ ప్రదర్శనల్లో మర్రి చెటు తండా గిరిజనులు తయారు చేసిన వస్తువులు, దుస్తులను ప్రదర్శన నిర్వహించారు.



చేతి కుట్లతో దుస్తులను అల్లుతున్న మర్రిచెట్టుతండా గిరిజనులు

సంప్రదాయాలను కాపాడుకుంటున్నాం



మా లంబాడీ వస్తువులు, దుస్తులు మేమే స్వయంగా కష్టపడి తయారుచేస్తున్నాం. ఆంధ్రజ్యోతి పత్రికలో మేము చేసిన దుస్తులు, వస్తువుల ప్రచారం కావడంతో ఆదరణ పెరిగింది. మార్కెట్‌లో మేమే అమ్ముకోవడానికి నాబార్డు మాకు దారి చూపింది. దీంతోపాటు దేవరకొండ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సహకరించింది.

-మూడావత్ భారతి, మర్రిచెట్టుతండా

పది మందికి శిక్షణ ఇస్తున్నాం



50 ఏళ్లుగా మా సంప్రదాయ దుస్తులను సూదిదారం, అద్దాలతో కుడుతున్నాం. మేము నేర్చుకున్న దుస్తులు, వస్తువులను తండాలోని అందరికీ శిక్షణ ఇస్తున్నాం. 100 మందికి పైగా ఈ వృత్తిలో రాణిస్తున్నారు. మార్కెట్‌లో గిరిజన సంప్రదాయ వస్తువులకు ఆదరణ పెరిగింది. ప్రభుత్వం ప్రోత్సాహం అందించి గిరిజనులు తయారు చేసిన వస్తువులు, దుస్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి.

-నేనావత్ లక్ష్మి, మర్రిచెట్టుతండా

పర్యావరణ హితం.. ఉపాధి మార్గం

● క్రాఫ్ట్ డిజైనింగ్‌లో రాణిస్తున్న సందీపారెడ్డి ● ఏడు దేశాలకు ఎగుమతులు

పర్యావరణ పరిరక్షణకు తనదైన రీతిలో పాటు పడుతున్నారు మిర్యాలగూడ పట్టణానికి చెందిన సందిపారెడ్డి. తాను స్వయంగా (సోషల్ మీడియా సహకారంతో)నేర్చుకున్న కళలను విద్యార్థులకు ఉచితంగా నేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. (ఆంధ్రజ్యోతి- మిర్యాలగూడ)

చిత్తు కాగితాలతో అద్భుత కళాకృతులు తయారు చేయడంలో ఆమె పెట్టింది పేరు. అలంకరణ వస్తువులు, పెళ్లిళ్ల, ఇతర శుభకార్యాలు, వేడుకలకు బొమ్మలు సందీప తయారు చేశారు. ఆమె తయారు చేసిన బొమ్మలకు సామాజిక మాధ్యమాల్లో వేలకొద్దీ లైక్స్ పొందాయి. నేమ్ ప్లేట్స్, ఫొటో ఫ్రేమ్స్, నేచురల్ బోక్స్, రాఖీలు తదితర ప్లాస్టిక్ రహితమైన ఆమె ఉత్పత్తులు పర్యావరణ పరిరక్షకులతో పాటు సినీ, టీవీ తారల ప్రశంసలు పొందారు. ఇక పర్యావరణ హితమైన ఆమె ఉత్పత్తులు ఏడు దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

ఉచిత శిక్షణనందిస్తూ..

రోటరీ క్లబ్ సభ్యురాలిగా సందీపారెడ్డి సామాజిక కార్యక్రమాలలో పాలు పంచుకుటుంది.. మట్టి గణపతుల తయారీ, ప్రకృతి మెచ్చే బతుకమ్మల తయారీ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంలో చురుకైన పాత్ర పోషించిన సందీప తనకు అబ్బిన కళలను నలుగురికి నేర్పించేందుకు ముందుంటుంది. ప్రభుత్వ బధిరుల విద్యాలయ చిన్నారులకు క్రాఫ్ట్ డిజైనింగ్‌లో ఉచిత తరగతులు నిర్వహించడంతో పాటు వేసవి సెలవులలో ఆసక్తి ఉన్న చిన్నారులకు ఆన్‌లైన్‌లో శిక్షణనందిస్తోంది.

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో..

క్రోచెట్స్ తయారీలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం పొందింది సందీపారెడ్డి. విశాఖపట్టణానికి చెందిన మహిళా వికాస్ క్రాఫ్ట్స్ అండ్ క్రియేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నిర్వహించే క్రోచెట్స్ తయారీ విభాగంలో ముచ్చటగా మూడు సార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం పొందడం విశేషం. కుట్లు, అల్లికలతో తయారు ఉత్పత్తులను క్రోచెట్స్ అంటారు. అలాంటి క్రోచెట్స్‌ను అందంగా, అద్భుతంగా, అతివేగంగా తయారు చేసిన సందీపారెడ్డి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో హ్యాట్రిక్ కొట్టడం గమనార్హం.



సందీప తయారు చేసిన ఉత్పత్తులు

చిన్నారులకు ఉచిత శిక్షణ అందిస్తున్న



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. ప్లాస్టిక్ ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇక నేర్చుకున్న కళను నలుగురికి పంచితే కదా ఆనందం.. ఆస క్తి ఉన్న బాలికలు, మహిళలకు ఆన్‌లైన్‌లో శిక్షణనందిస్తున్న. ప్రభుత్వ బధిరుల పాఠశాల విద్యార్థులతో పాటు పేద చిన్నారులకు ఉచితంగా నేర్పిస్తున్నా. హ్యాట్రిక్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పొందడం ఆనందంగా ఉంది.

- సందీపారెడ్డి, క్రాఫ్ట్ డిజైనర్,(గిన్నిస్ బుక్ రికార్డ్స్ గ్రహీత)

వైద్య శిబిరాలతో పేదలకు మేలు : ఎమ్మెల్సీ



బోయగూడెం వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), మార్చి 7(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. మేము సైతం- మీ కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని బోయగూడెంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో మలక్‌పేట యశోధ ఆసుపత్రి, శ్రీలక్ష్మి డెంటల్ ఆసుపత్రి, లయన్స్ ఐ ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, ధన లక్ష్మి కృష్ణప్రసాద్, కూన్‌రెడ్డి లింగారెడ్డి, సాయిరాంరెడ్డి, మాలె సత్యంరెడ్డి, చల్లా కోటేష్ యాదవ్, బంగారియాదవ్, వంగూరి శ్రీనివాస్, జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

నిడమనూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.26 వేలు కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కొండేటి శ్రీను, కొమాండ్ల గుర్వయ్య, కందుకూరి కోటేష్, శేఖర్, శ్రీను, ఉదయ్, విజయ్, క్రాంతి, రాములు, వెంకటమ్మ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ఇలా..

(3వ పేజీ తరువాయి)

సివిల్స్ ప్రిపేరయ్యేవారికోసం '71 టూ 51- షైజర్నీ ఫ్రం ఫెయిల్యూర్ టూ ఐఏఎస్' పుస్తకంసివిల్స్ సర్వీసెస్‌కి ప్రిపేరయ్యే విద్యార్థులకు ఉపయోగపడాలనే లక్ష్యంతో పలు సూచనలు, మార్గదర్శకాలతో ఆమె '71 టూ 51-షైజర్నీ ఫ్రమ్ ఫెయిల్యూర్ టూ ఐఏఎస్' పేరుతో ఓ పుస్తకం రాశారు. జనరల్ స్టడీస్, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్, మాక్‌టెస్ట్‌లసాధన, సమకాలీన అంశాలపై లోతైన విశ్లేషణలను ఆమె అందులో పొందుపరిచారు. తన అనుభవాలు కొందరికైనా ఉపయోగపడాలని ఈ పుస్తకం రాయడం వెనక ఉన్న ఉద్దేశమని పేర్కొంటున్నారు. ఈ పుస్తకం అమెజాన్ ట్రెండింగ్ బుక్‌లలో ఒకటిగా నిలిచింది.

ఎక్కడ పనిచేసినా మహిళా సాధికారతపైనే ప్రధాన దృష్టి

కలెక్టర్‌గా ఎక్కడ పనిచేసినా ఇలా త్రిపాఠి మహిళాసాధికారత, మహిళల ఆరోగ్యం, బాలికా విద్యపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. ములుగు కలెక్టర్‌గా ఉన్నప్పుడు తల్లిపాల ఆవశ్యకతపై, పోషణ మీద దృష్టి సారించారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో అక్కడ మహిళల్లో రక్తహీనత, పోషకాహార లోపం గుర్తించి, వాటిని తట్టుకునేందుకు వీలుగా 13 రకాల పోషక పదార్థాలతో పోషణ్ పొట్లీ అనే బలవర్థక ఆహారాన్ని అందించే పథకాన్ని జీసీసీ ద్వారా బాలింతలకు, మూడేళ్లలోపు పిల్లలకు ఇప్పించారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలోనూ కేజీబీవీ పాఠశాలలు, మహిళా సంఘాల పరిపుష్టికి, మహిళలకు ఉపాధి. ప్రోత్సాహకమిచ్చే కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయిస్తున్నారు. మహిళా సాధికారతను నిరంతరం మనసులో పెట్టుకొని పనిచేస్తూ మహిళాలోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

దేవరకొండ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్ర వారం దేవరకొండ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగ సంఘం భవనంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళ రక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలు స్వేచ్ఛగా ఉండాలని, ఏమైన సమస్యలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళ సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో గుడిపల్లి తహసీల్దార్ సుహాసిని, ఎంపీడీవో పద్మ, ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీరాములు, భాస్కర్, శ్రీనివాస్‌యాదవ్, సంతోష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో శుక్రవారం వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ సన్మానించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జిగపు పద్మ, హెచ్ఎం రమాదేవి, మాజీ ఎంపీటీసీ మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శేఖర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రావు, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, సైదులు, నాగలక్ష్మి మట్టమ్మ, సంధ్య, సోమమ్మ పాల్గొన్నారు.



మిర్యాలగూడ: మాట్లాడుతున్న కేఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి



దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

● మిర్యాలగూడ టౌన్ : సమాజంలో మహిళల పాత్ర గొప్పదని కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి అన్నారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమన మాట్లాడుతూ రాజకీయ, క్రీడా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళలు చూపిస్తున్న ప్రతిభ గొప్పదన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో మహిళా అధ్యాపకులను సన్మానించారు.

● నాగార్జునసాగర్ :సాగర్ పైలాన్ కాలనీలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో బ్యాంకు అవరణలో మహిళల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ కుమార్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా సాగర్ ఎస్‌బీఐ పరిధిలో ఉన్న సమభావన సంఘాల లబ్ధిదారులకు రూ.40 లక్షల రుణాలు మంజూరు చేసి అందజే శామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రాముూనాయక్, యూఎఫ్ డబ్ల్యూసీ సూపర్‌వైజర్ కమలమ్మ, హెల్త్ అసిస్టెంట్ గంగాబాయి పాల్గొన్నారు.

అక్షర తపస్వి జాషువా

నాగార్జునసాగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): అక్షర తపస్వి కవి ముంగర జాషువా అని పలువురు కవులు కొనియాడారు. సాగర్ హిల్‌కాలనీకి చెందిన ప్రముఖ కవి జాషువా సంతాపసభలో పాల్గొన్న రాష్ట్రానికి చెందిన పలువురు తెలుగు కవులు ఆయనను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కవులు మాట్లాడుతూ సత్యాన్వేషణలో హేతుబద్ధ రచనలు జాషువా ఆవిష్కరించారన్నారు. సాగర్ సీఈ కార్యాలయంలో 40 ఏళ్ల చిత్తశుద్ధితో పని చేశారన్నారు. అక్షర తపస్వీగా, మౌనమునిగా సాగర్లలో గీతిక సంస్థను స్థాపించారన్నారు. ఈ సంస్థ ద్వారా అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు లింగం వీరభద్రం, వేనేపల్లి పాండురంగారావు, సతీష్ కుమార్, జానపాటి రాములు, శ్రీనివాస్, ప్రసాద్, రాజా, పెద్దన్న, ప్రతాప్, విద్యాసాగర్, సుగుణాకర్, నీలాంబరి పాల్గొన్నారు.

గుండెపోటుతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మృతి



నిడమనూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన యాకూబ్ అలీ(70) గుండెపోటుతో మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా గురువారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో మృ తి చెందారు. యాకూబ్ అలీ గతంలో గుంటిపల్లి రేషన్ డీలర్‌గా కూడా పని చేశాడు. కాంగ్రెస్‌కు మొదటి నుంచి సేవలందిస్తున్నందున ఇటీవల ఆయనను మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించారు. యాకూబ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ జడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, వల్లభ్‌రెడ్డి, శివమారయ్య, చర్క శ్రీను, రూపని కృష్ణయ్య, మేరెడ్డి వెంకట్‌రెడ్డి యాకూబ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శుక్రవారం గ్రా మంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

శాంతి, ప్రేమ భక్తులకు ప్రసాదించాలి

● గోరంట్ల గురుశ్రీ గోపు జోసఫ్

నాగార్జునసాగర్,మార్చి7(ఆంధ్రజ్యోతి):శాంతి, కరుణ, ప్రేమ, వాత్సల్యాలు భక్తులకు మేరిమాతా ప్రసాదించాలని గోరంట్ల గురుశ్రీ గోపు జోసఫ్ అన్నారు. నాగార్జునసాగర్ విజయపురి సౌత్ (రైట్ బ్యాంకు)లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మేరిమాతా తిరునాళ్ల శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు దివ్యబలి పూజలో భాగంగా ఆయన భక్తులను ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు. పరిపుద్ధాత్ముడైన ఏసుక్రీస్తుకు జన్మ నిచ్చిన సాగరమతా(మేరిమాతా)ఆశీస్సులుఅందరిపైఉంటాయన్నారు. ఆలయ పరిసరాల్లో తిరునాళ్లకు వచ్చే భక్తుల కోసం రంగురాట్నం, చిన్నారులకు వినోదం కోరకు ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. హెల్త్ క్యాంపు, తాగు నీటి సౌకర్యం కల్పించారు. ఎస్ఐ షేక్ మహ్మద్ షఫీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



భక్తులను ఉద్దేశించి సందేశం ఇస్తున్న గురుశ్రీ గోపు జోసఫ్

కందుల కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వేరుశనగ, కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నా రు. స్థానిక సాగర్ రోడ్డులోని వ్యవసాయ సబ్ మార్కెట్ సబ్‌యార్డులో వేరుశనగ, కందుల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనల వైఫల్యం కారణంగా ఎస్ఎల్‌బీసీ ఈ దుస్థితి నెలకొందని అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నాయిని జమునామాధవరెడ్డి, అలంపల్లి నర్సింహ, నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, ఎపీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, యుగేంధర్ రెడ్డి, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మాడ్గులపల్లి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిరుమర్తి పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. పదేళ్లుగా పాఠశాలలో పనిచేసి పాఠశాల అభివృద్ధి కోసం పనిచేసిన ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమని ఎంఈవో వెంకటమ్మ అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రభాకర్, నాగేశ్వర్‌రావు, సత్తయ్య, మోహన్‌రెడ్డి, జానిబేగం, సైదులు, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



చిరుమర్తిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

ఇటుక బట్టీలను తొలగించాలి

● చింతపల్లి సాగర్-హైవేపై ధర్నా ● గంట సేపు ట్రాఫిక్‌జామ్



సాగర్-హైవేపై ధర్నా చేస్తున్న నరసర్లపల్లి గ్రామస్థులు

చింతపల్లి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని నసర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు శుక్రవారం సాగర్-హైవేపై ధర్నాకు దిగా రు. ఈ సందర్భంగా గ్రామస్థులు సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై కట్టెలు వేసి ధర్నా నిర్వహించారు. గ్రామస్థులు మాట్లాడుతూ...ఇటుక బట్టీల ఏర్పాటు చేయడం వల్ల గర్భిణులు, చిన్నారు లు, వృద్ధులకు శ్వాసకోస వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటుక బట్టిలను తొలగించాలని ఆర్డీవో, ఎంపీడీవో, తహసీల్దార్, సంబంధిత శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళన విరమించాలని చెప్పినా కాని ప్రయోజనం లేకపోయింది. గంట సేపు వరకు ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ రమాకాంత్‌శర్మ వెంట నే ఘటనస్థలానికి చేరుకోని సమస్య పరిష్కారిస్తానని గ్రామస్థులకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో మాజీ సర్పంచి పున్‌రెడ్డి సుమతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపల్లి వెంకటయ్య, నల్ల శ్రీకాంత్ జాంబవ్, వెంకటయ్య, శ్రీశైలం, రాశిక శివ, విష్ణు, ఎలిమేటి సైదులు, నజీర్ పాల్గొన్నారు.

'ఉపాధి'లో నారీశక్తి

(3వ పేజీ తరువాయి)

కుటుంబాలకు ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉండగా, 15,98,127 మంది కూలీలు నమోదై ఉన్నారు. వీరిలో 7,91,620 మంది పురుషులుండగా, 8,06,507 మంది మహిళా కూలీలు ఉన్నా రు. అయితే ఉపాధి హామీ పథకం పనులు ప్రధానంగా ఏప్రిల్ మాసం నుంచి ముమ్మరంగా సాగుతాయి. దీంతో ప్రతీ రోజు సగటున 3.74లక్షల మంది కూలీలు పనులకు హాజరవుతుంటారని అధికారులు చెబుతున్నారు. అందుల్లో 70శాతం మంది మహిళా కూలీలే పని ప్రదేశాలకు వస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరంతా కష్టపడడంతో దినసరి వేతనాల కింద ఉపాధి నిధుల ఖర్చు జరిగితే గ్రామాభివృద్ధికోసం 15శాతం ఉపాధిహామీ నిధులు మంజూరై సీసీరోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం పక్కాభవనం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ వంటి అభివృద్ధి పనులు చక్కబడుతున్నాయి. అయితే ఉపాధి హామీపథకాన్ని వినియోగించడంలో మహిళా కూలీలు ముందుండడంతో ఈ నిధుల మంజూరు సాధ్యపడుతుండగా, గ్రామాభివృద్ధిలో నారీమణులపాత్ర పరోక్షంగా కనిపిస్తోంది.

రూ.92కోట్ల నిధులొచ్చాయి

మెటీరియల్ కాంపోనెంట్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.92కోట్ల ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. ఉపాధిహామీ పథకం కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మంజూరైన లేబర్ బడ్జెట్‌ను 82శాతానికి పూర్తిచేశాం. కూలీల వేతనాల చెల్లింపు కింద ఖర్చుచేసిన నిధుల ఆధారంగా మెటీరియల్ కాంపోనెంట్ కింద 15 శాతం నిధులు గ్రామాభివృద్ధికి కేటాయించాం. ఈ వార్షిక సంవత్సరంలో ఖర్చుచేసిన ఉపాధి నిధుల ఆధారంగా రూ.32.59కోట్ల నిధులు ఖర్చుచేయాల్సి ఉంది. మండలానికి సగటున రూ.కోటి వరకు అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. -శేఖర్‌రెడ్డి, డీఆర్‌డీవో, నల్లగొండ

మహిళా కూలీల పాత్ర కీలకమైంది



ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకోవడంలో పురుషులకంటే మహిళా కూలీల పాత్ర కీలకంగా ఉంది. పని ప్రదేశాల్లో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతోంది. ఏటా ప్రతీ రోజు పనులకు హాజరయ్యే కూలీల్లో ఎక్కువమంది వారే ఉంటూ లేబర్ బడ్జెట్ వినియోగంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. మహిళా కూలీలు కష్టపడడంతోనే కంపొనెంట్ నిధులుమంజూరై గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయి.

జి.తులసి, ఫీల్డ్‌అసిస్టెంట్, వేములపల్లి